aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people.
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610
VINTAARA INSTITUTE OF TECHNOLOGY
Build Your Dream Career
ADMISSION OPEN
HYDERABAD & VIJAYAWADA & VISAKHAPATNAM & GUNTUR

నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
సోమవారం 22-06-2026 సంపుటి : 01 సంచిక : 91 పేజీలు : 08 వెల : ₹ 5/-
తెలుగు దినపత్రిక
Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com

BESQATI
besqati.com
Contact : info@besqati.com



## ప్రశాంతంగా నీట్ రీ టెస్ట్

- 5400కు పైగా కేంద్రాల్లో నిర్వహణ
- హైదరాబాద్ లోనూ తరలివచ్చిన అభ్యర్థులు
- టఫ్ గా ఫిజిక్స్ పేపర్

3



## జైన్ జీ రూటే సెపరేటు!

- ట్రావెల్ రూల్స్ మార్చేస్తున్న నేటితరం
- ఏడాదికి ఒక టూర్ కాదు, మూడు చిన్న ట్రిప్పులు
- ఎయిర్‌బీన్‌బీ సర్వేలో వెల్లడైన కొత్త ట్రెండ్

3



## న్యాయ పోరాటం చేస్తా

- ఘాటుగా స్పందించిన మీనాక్షి నటరాజన్
- తన కోసం ఎవరూ రాజీనామా చేయాల్సిన అవసరం లేదని వ్యాఖ్య
- లీగల్ నోటీస్.. క్రిమినల్ కేసు ఎలా అవుతుందని ప్రశ్న
- బీజేపీ బండారం బయటపడిందని ఆరోపణ

3

# ప్రపంచ శాంతికి యోగా మార్గం

### అన్ని వయసుల వారు ఆచరించాలి

- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ
- కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో 35 వేల మందితో యోగాసనాలు
- ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపు

యోగా ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక ఉత్సవంగా మారిందని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. ఏడాదిలో సుదీర్ఘమైన రోజు అయినందునే జూన్ 21న ప్రపంచ యోగాదినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. యోగాను కేవలం కొన్ని ప్రత్యేక సందర్భాలకే పరిమితం చేయకుండా జీవితంలో భాగంగా మార్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**న్యూఢిల్లీ:జూన్ 21(మహాప్రభ)**
యోగా ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక ఉత్సవంగా మారిందని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. ప్రపంచ యోగాదినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. యోగాను కేవలం కొన్ని ప్రత్యేక సందర్భాలకే పరిమితం చేయకుండా జీవితంలో భాగంగా చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కోల్‌కతాలోని రెడ్ రోడ్ వేదికగా జరుగుతున్న కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే పరిమితం కాదని, ప్రపంచ శాంతికి కూడా మార్గం చూపుతుందని, అన్ని వయసుల వారు యోగాను ఆచరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. -మిగతా 3 లో







## హామీలకు డబ్బులేవా?

- మూసీకి రూ.లక్షన్నర కోట్లు ఎలా వస్తాయి?
- గాంధీ పేరు చెప్పి పేదల ఇండ్లు కూల్చొద్దు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**, శంషాబాద్/రాజేంద్రనగర్: జూన్ 21(మహాప్రభ)**
పేదలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు లేకపోతే.. మూసీకి రూ. లక్షన్నర కోట్లు ఎలా వస్తాయి? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఆదివారం శంషాబాద్ పట్టణంలోని ఓ కన్వెన్షన్ హాలులో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. సభ్యత్వ నమోదుతో పాటు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)పై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గాంధీ పేరు చెప్పి పేదల ఇండ్లు కూల్చొద్దని రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. రేవంత్ నమ్మేది గాడ్సేనని, అలాంటి వ్యక్తి మహాత్మా గాంధీ విగ్రహం పెడతానని చెప్పడం దొంగ మాటలేనని విమర్శించారు. మూసీ పేరిట కాంగ్రెస్ విధ్వంసపు రాజకీయాలు చేస్తోందన్నారు. దీనికి బీజేపీ మద్దతు పలుకుతోందన్నారు. రాజేంద్రనగర్ హనుమాన్ నగర్‌లోని 350కి పైగా నివాసాల్లో ఉంటున్న వారిని ఖాళీ చేయాలని ప్రభుత్వం చెప్పడంతో కేటీఆర్ అక్కడి ప్రజలతో సమావేశమై వారికి భరోసా కల్పించి ధైర్యం చెప్పారు. ఒక్క ఏడాది ఓపిక పడితే సీఎంగా కేసీఆర్ వస్తారన్నారు.

-మిగతా 3 లో

### సీఎం చంద్రబాబు రైతులకు
## క్షమాపణ చెప్పాలి

- అన్నదాత సుఖీభవ పథకంపై విమర్శలు
- రైతులకు పాక్షికంగానే నిధులు విడుదల చేశారు
- 60 లక్షల మంది అర్హులుంటే 46 లక్షల మందికే సాయం
- ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల




**అమరావతి: జూన్ 21(మహాప్రభ)**
ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం రైతులను వంచిస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద అరకొర నిధులు విడుదల చేసి, వరుసగా మూడో ఏడాది కూడా రైతులకు అన్యాయం చేశారని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 20న 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడత ఆర్థిక సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసింది. పీఎం–కిసాన్ పథకం నిధులతో కలిపి సుమారు 46.86 లక్షల రైతు కుటుంబాలకు ఈ ప్రయోజనం చేకూరింది.

-మిగతా 3 లో

## బీజేపీ హామీలపై సమాధానం చెప్పండి

- రాంచందర్ రావుకు మహేష్ గౌడ్ కౌంటర్
- రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలన -- 12 ఏళ్ల బీజేపీ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- నల్లధనం, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలపై సమాధానం చెప్పాలని డిమాండ్
- మోదీ సమయం ఇస్తే బీజేపీ మూడు ఎన్నికల మేనిఫెస్టోలను ప్రశ్నిస్తామన్న పీసీసీ చీఫ్




**హైదరాబాద్ జూన్ 21(మహాప్రభ)**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఘాటు కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో చేసిన అభివృద్ధి పనులకు, కేంద్రంలో బీజేపీ 12 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధికి సంబంధించి బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. దేశానికి విదేశాల నుంచి నల్లధనం తీసుకొస్తామని, ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని బీజేపీ ఇచ్చిన హామీల పరిస్థితి ఏమైందో ప్రజలకు చెప్పాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ సమయం ఇస్తే, బీజేపీ

-మిగతా 3 లో

# ఒకే విడతలో రైతు భరోసా!


### ఈనెల 30న 73 లక్షల మంది రైతుల ఖాతాలో నగదు

- మధిరలో నిధులు విడుదల చేయనున్న సీఎం రేవంత్
- ఇకనుంచి ఖరీఫ్ సీజన్కే పెట్టుబడి సాయం అందజేత?
- ఏడున్నర ఎకరాలకే పరిమితం చేసేందుకు సన్నాహాలు?



**హైదరాబాద్ జూన్ 21(మహాప్రభ)**
ప్రభుత్వానికి ఆర్థిక భారమైన రైతులకు భరోసా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 30న ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో జరగనున్న బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి నిధులు విడుదల చేయనున్నారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కొత్త పట్టా పాసు బుక్ వివరాలను సీసీఎల్ఏ నుంచి ప్రభుత్వం తెప్పించుకుంది. మొత్తం 73 లక్షల మంది రైతుల ఖాతాలో రూ.9 వేల కోట్లు జమ

-మిగతా 3 లో




### ఢిల్లీలో సీఎం
## రేవంత్‌రెడ్డి

- పలువురు కేంద్ర మంత్రులతో భేటీలు
- పార్టీ అగ్రనేతలనూ కలిసే అవకాశం

**న్యూఢిల్లీ జూన్ 21(మహాప్రభ)**
తెలంగాణ రాష్ట్రాభివృద్ధి, పలు కీలక ప్రాజెక్ట్ అనుమతులే ప్రధాన లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన చేపట్టారు. పలువురు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తులు చేయనున్నారు. శనివారం ముంబయిలో జరిగిన ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ మనవరాలు, ఎంపీ సుప్రియా సులే కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అక్కడి నుంచి నేరుగా సాయంత్రం ఏడు గంటలకు ఢిల్లీ చేరుకున్నారు. నేడు, రేపు(22, 23 తేదీల్లో) సీఎం ఢిల్లీలోనే ఉండనున్నట్టు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలపై కేంద్ర మంత్రులతో సీఎం వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా... కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, ప్రహ్లాద్ జోషి, అశ్విని వైష్ణవ్, మనోహర్‌లాల్ ఖట్టర్, పీయూష్ గోయల్, ఇతర మంత్రుల అపాయింట్మెంట్

-మిగతా 3 లో



## హెల్తీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

- బాబా రామ్‌దేవ్‌తో కలిసి సీఎం చంద్రబాబు, లోకేష్ యోగాసనాలు, యోగాభ్యాసం
- రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల కేంద్రాలలో కోటి మందికి పైగా యోగా సాధన
- రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచుతామని సీఎం ప్రకటన
- ఆగస్టు 15 నుంచి 'సంజీవని' ప్రాజెక్ట్ అమలు
- స్వస్థ గ్రామ, వార్డు సచివాలయాల్లో శాశ్వత యోగా మందిరాల నిర్మాణం

**అమరావతి జూన్ 21(మహాప్రభ)**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన యోగా వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌తో కలిసి సామూహిక యోగాభ్యాసంలో పాల్గొన్నారు. ప్రశాంత వాతావరణంలో బాబా రామ్‌దేవ్‌తో కలిసి యోగా చేయడం ఎన్నటికీ మరవలేని అనుభూతిని ఇచ్చిందని ఈ సందర్భంగా సీఎం హర్షం వ్యక్తం చేశారు. యోగాకు అంతర్జాతీయ స్థాయిలో అపారమైన గుర్తింపు తెచ్చి, నేడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 190 దేశాల్లో ఈ ఉత్సవాలు నిర్వహించేలా చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. మోదీ తన చొరవతో ప్రపంచానికి భారతదేశ శక్తులను చాటుతూ, దేశాన్ని అగ్రభాగాన

-మిగతా 3 లో

## విద్యార్థుల పోరాటానికి మద్దతివ్వండి.

రైతులను కోరిన దీప్కే



**న్యూఢిల్లీ, జూన్ 21(మహాప్రభ)**
నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల దేశవ్యాప్త ఉద్యమానికి మద్దతు తెలుపాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే రైతులను కోరారు. పరీక్షల్లో అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు చేపట్టిన ఆందోళనకు రైతుల సంఘీభావం అవసరమని ఆయన అన్నారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ చేపట్టిన నిరసన ఆదివారం రెండో రోజుకు చేరుకుంది. ప్రజలు, విద్యార్థులు జంతర్‌మంతర్ వద్దకు రావాలని పిలుపునిచ్చిన దీప్కే, నీట్ రీ ఎగ్జామ్ తర్వాత విద్యార్థులు ఈ ఆందోళనలో చేరాలని సూచించారు. మీ మద్దతు లేకుండా ఈ ఉద్యమం విజయవంతం కాదని దీప్కే రైతు సంఘాల మద్దతు కోరారు.

## 9 నెలల చిన్నారిపై రేప్..


-పోర్న్ వీడియోలు చూసి బాలుడి ఘాతుకం



**లక్నోజూన్ 21(మహాప్రభ)**
: ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో దారుణం చోటుచేసుకుంది. 12 ఏండ్ల బాలుడు పోర్న్ వీడియోలు చూసి 9 నెలల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. గోరఖ్‌పూర్‌లోని గులేరిహా పోలీస్ స్టేషన్ పరిధిలో ఇది జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానికంగా నివాసం ఉంటున్న ఓ కుటుంబంలోని 9 నెలల చిన్నారి ఈ నెల 19న రాత్రి తల్లి పక్కలో నుంచి కనిపించకుండా పోయింది. దీంతో కుటుంబ సభ్యులు ఊరంతా వెతికారు. చివరకు శనివారం ఉదయం వారి ఇంటికి 500 మీటర్ల దూరంలోని ఓ రేకుల షెడ్డులో అచేతన స్థితిలో చిన్నారి కనిపించింది. ఆమెను దవాఖానకు తరలించగా లైంగిక దాడి జరిగినట్టు డాక్టర్లు గుర్తించారు.పోలీసులు రంగంలోకి కుటుంబ సభ్యులను విచారించారు. చివరకు వారి ఇంటికి ఛత్తీస్‌గఢ్ నుంచి మూడు రోజుల కింద వచ్చిన 12 ఏండ్ల బాలుడిని (బంధువుల కొడుకు) అదుపులోనికి తీసుకుని విచారించగా మొదట్లో పొంతన లేని సమాధానాలు చెప్పాడు. చివరకు తానే అత్యాచారం చేసినట్టు ఒప్పుకున్నాడు. బాలుడు శుక్రవారం రాత్రి మద్యం సేవించిన తర్వాత.. ఫోన్‌లో పోర్న్ వీడియోలు చూశాడని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత చిన్నారిని ఎత్తుకెళ్లి ఈ ఘాతుకానికి పాల్పడ్డట్టు ఒప్పుకున్నాడు.

## రష్యా నుంచి పెరిగిన చమురు దిగుమతులు

**న్యూఢిల్లీ జూన్ 21(మహాప్రభ)**



హోర్ముజ్ జలసంధి పరిసరాల్లో నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో దేశీయ రిఫైనరీలు ముడి చమురు సరఫరాను సురక్షితం చేసుకోవడంపై దృష్టి సారించాయి. సముద్ర రవాణా, కమొడిటీ ఇంటెలిజెన్స్ సంస్థ 'కెప్లర్' గణాంకాల ప్రకారం ఈ నెల 1 నుంచి 19 మధ్య కాలంలో రష్యా నుంచి రోజుకు సగటున 26.6 లక్షల బ్యారెళ్ల ముడి చమురును భారత్ దిగుమతి చేసుకుంది. మే నెలతో పోలిస్తే 39 శాతం మేరకు పెరిగింది.యూఎఈ నుంచి దిగుమతులు దాదాపు 6.36,00 బ్యారెళ్లు తగ్గాయి. వెనిజువెలా భారత్‌కు నాలుగో అతి పెద్ద సరఫరాదారుగా అవతరించగా, సౌదీ అరేబియా దాదాపు 3,84,000 బ్యారెళ్లను సరఫరా చేసింది. అమెరికా నుండి ముడి చమురు దిగుమతులు మేలో రోజుకు 2,52,000 బ్యారెళ్లుగా ఉండగా, జూన్ నాటికి 91,000 బ్యారెళ్లకు పడిపోయాయి.

## జర్మనీలో ఘోర ప్రమాదం..

-ఎదురెదురుగా ఢీకొన్న రెండు రైళ్లు



**హైదరాబాద్ జూన్ 21(మహాప్రభ)**
జర్మనీలోని మ్యూనిక్‌లో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. సరుకు రవాణా కోసం మాత్రమే వినియోగించే రైల్వే వంతెనపై రెండు గూడ్స్ రైళ్లు ఢీకొని పట్టాలు తప్పాయి. ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఢీకొన్న తర్వాత రైలు బోగీలు వంతెనపై నుంచి కిందపడి రోడ్డుపైకి దూసుకొచ్చాయి. ప్రమాదానికి గల కారణాలు, నష్టంపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# మా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు మీకు లేదు..

**పాకిస్థాన్ అధ్యక్షుడికి భారత్ స్ట్రాంగ్ వార్నింగ్**



**న్యూఢిల్లీ, జూన్ 21(మహాప్రభ)**
భారత దేశ లోని ముస్లిం ప్రార్థనా స్థలాలకు ముప్పు పొంచి ఉందంటూ పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ చేసిన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు జర్దారీకి లేదని స్పష్టంచేసింది. ఆయన వ్యాఖ్యలు అసంబద్ధమైనవని, అనవసరమైనవని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ కొట్టిపారేశారు.వారణాసిలోని కాశీ రైల్వే స్టేషన్ సమీపంలోగల గంజ్ షహీదా మసీదుకు భారత రైల్వే శాఖ జారీచేసిన నోటీసులను ఉద్దేశించి జర్దారీ ఈ వ్యాఖ్యలు చేశారు. దీనిపై గురువారం రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ.. పాక్ అధ్యక్షుడి ప్రకటనను భారత్ నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తోందని, భారత అంతర్గత విషయాలపై మాట్లాడే అర్హత ఆయనకు ఏమాత్రం లేదని తేల్చిచెప్పారు. పాకిస్థాన్‌లో మైనారిటీల హక్కుల ఉల్లంఘన, అక్కడి మానవ హక్కుల దయనీయ స్థితిపై అంతర్జాతీయంగా వస్తున్న విమర్శలను జైస్వాల్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇతరులకు హితవు పలికే ముందు పాక్ తన దేశంలోని పరిస్థితులను చక్కదిద్దుకోవాలని సూచించారు. ద్వేషం, మతతత్వాన్ని ప్రోత్సహించడమే పాకిస్థాన్ జాతీయ విధానంగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. భారత్ తన అంతర్గత విధానాలకు సంబంధించిన అంశాల్లో, ముఖ్యంగా జమ్మూకశ్మీర్ వంటి విషయాల్లో విదేశాల జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని చాలాకాలంగా హెచ్చరిస్తోంది.

## అమోనియా లీకై ఏడుగురు మృతి

తమిళనాడులో ఘటన



**చెన్నై జూన్ 21(మహాప్రభ)**
తమిళనాడులో ఆదివారం ఘోర ప్రమాదం జరిగింది. సముద్ర ఆహార యూనిట్‌లో అమోనియా గ్యాస్ లీకై ఏడుగురు మహిళలు చనిపోయారు. 67 మందికి పైగా అస్వస్థతకు గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. తిరువల్లూర్ జిల్లాలోని పెరియపాలెంకు దగ్గర్లో ఉన్న ఎస్టీ పీటర్స్ పాల్ సీఫుడ్స్ ఎక్స్‌పోర్ట్‌లోని రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్‌లో ఈ ఘటన జరిగింది.ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి బాధితులను స్థానిక దవాఖానలకు తరలించాయి. అప్పటికే ఏడుగురు తీవ్ర అస్వస్థతతో చనిపోయారని కలెక్టర్ కవిత తెలిపారు. అస్వస్థతకు గురైన వారిలో 9 మంది పరిస్థితి విషమంగా ఉందని.. వారిని స్టాన్లే మెడికల్ కాలేజీకి తరలించామన్నారు.

## ముంబైలో మళ్లీ కరోనా కేసుల కలకలం!



**న్యూఢిల్లీ జూన్ 21(మహాప్రభ)**
రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో ముంబై నగరం వైరల్ వ్యాధుల గుప్పిట్లో చిక్కుకుంది. ముఖ్యంగా గత కొన్ని వారాలుగా కోవిడ్-19, స్వైన్ ఫ్లూ (ఎ1చీ1), ఇన్‌ఫ్లుయెంజా వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల కేసులు గణనీయంగా పెరిగాయి. దీంతో నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. తీవ్ర జ్వరం, ఒళ్లు నొప్పులు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలతో బాధపడుతూ అనేకమంది వైద్యులను ఆశ్రయిస్తున్నారు. దాదాపు నెల రోజుల పాటు స్వైన్ ఫ్లూ కేసులు అధికంగా నమోదు కాగా, గత వారం నుంచి కోవిడ్ కేసులు మళ్లీ పుంజుకున్నాయని వైద్యులు చెబుతున్నారు. బ్రీచ్ క్యాండీ వంటి ఆస్పత్రుల్లోని ల్యాబ్‌లలో ప్రతిరోజూ 7కు పైగా కోవిడ్ లేదా స్వైన్ ఫ్లూ పాజిటివ్ కేసులు వెలుగుచూస్తున్నాయి. ఒకేసారి పలు వైరస్‌లు వ్యాప్తిలో ఉండటంతో, లక్షణాలు ఒకేలా ఉండటంతో నిర్ధారణ కోసం పీసీఆర్ పరీక్షలు అవసరమవుతున్నాయని సీనియర్ వైద్యులు పేర్కొంటున్నారు.

# ఆహార ధరలపైనా ఎల్‌నినో ప్రభావం..

- వంటింటి బడ్జెట్‌పై పడనున్న ఆర్థిక భారం
-నిరుడుతో పోలిస్తే తగ్గిన ఖరీఫ్ సాగు విస్తీర్ణం

**న్యూఢిల్లీ జూన్ 21(మహాప్రభ)**
ఒకప్పుడు దేశంలో నైరుతి రుతు పవనాలను ఆనందంగా స్వాగతించేవారు. ఇప్పుడు రుతు పవనాల రాకను ఒక రకమైన ఆందోళనతో గమనిస్తున్నారు. ఆలస్యంగా లేదా బలహీనంగా వచ్చే రుతు పవనాలు రైతులను మాత్రమే కాదు ఆహార ధరలు, విద్యుత్తు బిల్లులు, ఆదాయాలు, ద్రవ్యోల్బణం చివరికి రిజర్వ్ బ్యాంక్ తీసుకునే నిర్ణయాలను కూడా ప్రభావితం చేస్తున్నాయి. పసిఫిక్ మహా సముద్రంలో ఎల్ నినో పరిస్థితులు ఏర్పడుతున్నాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న తరుణంలో తద్వారా ఏర్పడే పరిణామాలు ఆర్థిక పరమైన సవాళ్లుగా మారవచ్చనే ఆందోళనలు పెరుగుతున్నాయి. తీవ్రమైన వడగాడ్పులు ఇప్పటికే పంటలు, పవర్ గ్రిడ్‌లపై ప్రభావాన్ని చూపాయి. ఎల్ నినో కారణంగా వేల కిలో మీటర్ల దూరంలోని మహా సముద్ర వేడెక్కితే అది సామాన్యుల ఇంటి బడ్జెట్ కూడా ప్రభావం చూపనుంది

వాతావరణ **అంతరాయాలతో ద్రవ్యోల్బణం**
ఎల్‌నినో ప్రభావం కారణంగా భారతదేశంలో బలహీనమైన రుతు పవనాలు ఏర్పడనున్నాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కాగా నైరుతి





రుతు పవనాలు దక్షిణ మహారాష్ట్ర మీదుగా నిలిచిపోవడంతో దేశంలోని పలు ప్రాంతాల్లో వర్షపాతంలో తీవ్ర లోటు ఏర్పడింది. వ్యవసాయ శాఖ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్, తమిళనాడు సహా 12 రాష్ట్రాల్లో దీని ప్రభావం తీవ్రంగా ఉండనుంది. 'బీఎన్‌సీ పారిబాస్' ప్రకారం తగ్గుతున్న ముడి చమురు ధరలు మొత్తం ద్రవ్యోల్బణ పరిస్థితిని మెరుగుపరిచాయి. అయితే వాతావరణ సంబంధిత అంతరాయాలు పెను ముప్పుగా మారబోతున్నాయి. ఇది వ్యవసాయ ఉత్పత్తులు, ఆహార ధరలపై ఆందోళనలను పెంచనున్నదని బ్రోకరేజ్ సంస్థ తెలిపింది. దీన్ని దృష్టిలో పెట్టుకుని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2027 ఆర్థిక సంవత్సరం ద్రవ్యోల్బణ అంచనాను 4.6 శాతం నుంచి 5.1శాతానికి పెంచింది. కూరగాయలు, పండ్లు, వంట నూనెలు ఇప్పటికే ప్రియమయ్యాయి. వడగాడ్పుల కారణంగా దిగుబడులు తగ్గి టమోటోలు, పచ్చి మిర్చి, క్యాబేజీ ధరలు ఇప్పటికే పెరిగాయి. ద్రవ్యోల్బణ ప్రభావంతో ఉల్లిపాయలు, బంగాళా దుంపల ధరలపై ఒత్తిడి ఏర్పడనున్నది. ఇది సామాన్యుడి వంటింటి బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం చూపనున్నది.

**వ్యవసాయంపై విపరీత ప్రభావం**
దేశంలోని సాగుభూమిలో దాదాపు సగభాగం వర్షపాతంపైననే ఆధారపడి ఉంది. బలహీనమైన రుతు పవనాల కారణంగా పంటల దిగుబడి మరింత దిగజారనుంది. తక్కువ వర్షాలు నేలలోని తేమను తగ్గించి, విత్తనాలు చల్లడాన్ని ఆలస్యం చేస్తాయి. ఫలితంగా వరి, పప్పు ధాన్యాలు, పత్తి, చెరుకు తదితర కీలక ఖరీఫ్ పంటలు ఉత్పాదకతపై ప్రభావం పడుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో రైతులు భూగర్భ జలాలపై ఆధార పడినప్పుడు విద్యుత్, డీజిల్ ఖర్చులు తడిసి మోపెడవుతాయి. '360 వన్ క్యాపిటల్ రీసెర్చ్' తెలిపిన వివరాల ప్రకారం రుతు పవనాల ఆలస్యం ఇప్పటికే ఖరీఫ్ విత్తనాలపై ప్రభావం చూపిస్తోంది. జూన్ 12 నాటికి దేశ వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌లో 84.6 లక్షల హెకార్టర్లలో పంటలు సాగవుతున్నాయి. నిరుడు ఇదే సమయంతో పోలిస్తే ఇది 3.9 శాతం తక్కువ.

## మల్కాపూర్‌లో 406వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమం

**తూప్రాన్, జూన్ 21.(మహా ప్రభ)**
తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 406వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గ్రామంలోని రాక్ గార్డెన్ పరిసరాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టి, ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. అలాగే గ్రామంలోని సీసీ రోడ్లను చీపుర్లతో ఊడ్చి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ, వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామస్థులు తమ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. గ్రామాన్ని నిరంతరం స్వచ్ఛంగా, ఆరోగ్యవంతంగా ఉంచడమే లక్ష్యంగా పంచాయతీ పాలకవర్గం, మెకిన్



యువత కలిసి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యుడు జిన్న కృష్ణ, మెకిన్ యువత సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ప్రశాంతంగా నీట్ రీ టెస్ట్

**5400కు పైగా కేంద్రాల్లో నిర్వహణ**
**హైదరాబాద్ లోనూ తరలివచ్చిన అభ్యర్థులు**
**టఫ్ గా ఫిజిక్స్ పేపర్**




న్యూఢిల్లీ
నీట్ యూజీ 2026 రీ టెస్ట్ ఆదివారం దేశవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా జరిగింది. దేశంలోని 551 నగరాల్లోని 5,440 కేంద్రాల్లోనూ, విదేశాల్లోని 14 కేంద్రాల్లోనూ ఈ రీ టెస్టును నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) నిర్వహించింది. ఈ పరీక్షకు 22.79 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్ లీక్ కారణంగా మే 3న జరిగిన నీట్ యూజీ 2026 పరీక్షను రద్దు చేసిన సంగతి తెలిసిందే. పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఆదివారం నీట్ పరీక్షను మరోసారి నిర్వహించారు. మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:15 గంటల వరకు ఈ పరీక్ష జరిగింది. అయితే వికలాంగ అభ్యర్థులకు సాయంత్రం 6:20 గంటల వరకు పరీక్ష రాయడానికి అనుమతించారు. ఈ పరీక్షను ఇంగ్లీష్‌తో సహా 12 భారతీయ భాషలలో నిర్వహించారు. ఎన్టీఏ అధికారుల సమాచారం ప్రకారం 95,000కు పైగా పరీక్షా గదులలో మొత్తం 1,38,560 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని జాతీయ, రాష్ట్ర, మంత్రిత్వ శాఖల స్థాయిలో వర్చువల్‌గా పర్యవేక్షిస్తున్నామని ఎన్టీఏ అధికారులు తెలిపారు. అలాగే 51,311 జామర్లను అందుబాటులో ఉంచినట్టు కూడా చెప్పారు. పరీక్ష సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేలా కేంద్రాల వద్ద డ్రోన్‌లను, అదనపు సిబ్బందిని మోహరించారు. దేశ రాజధానితో సహా అనేక రాష్ట్రాల్లో, పరీక్షా కేంద్రాల వెలుపల వేచి ఉన్న తల్లిదండ్రులు, సంరక్షకుల కోసం ఉచిత తాగునీరు, అల్పాహారం కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. దేశరాజధాని ఓఖ్లాలోని ఎన్టీఏ ప్రధాన కార్యాలయం నుంచి పరీక్ష సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమీక్షించారు. "పరీక్షను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం" అని విద్యా మంత్రిత్వ శాఖ తెలిపింది. కొంత మంది అభ్యర్థులు, అభ్యర్థుల తల్లిదండ్రులతో ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడారు. తమ సమస్యలను వారు మంత్రికి తెలియచేశారు.

# జైన్ జీ రూటే సెపరేటు!

**-ట్రావెల్ రూల్స్ మార్చేస్తున్న నేటితరం**
**- ఏడాదికి ఒక టూర్ కాదు, మూడు చిన్న ట్రిప్పులు**
**-ఎయిర్‌బీన్‌బీ సర్వేలో వెల్లడైన కొత్త ట్రెండ్**



బిజినెస్ బ్యూరో :
ఏడాది పొడవునా కష్టపడి, పక్కాగా ప్లాన్ చేసుకుని సంవత్సరానికి ఒకే ఒక పెద్ద లాంగ్ ట్రిప్ వేసే పాతకాలపు ట్రావెల్ పద్ధతులకు భారతీయ జెన్ జీ తరం నిశ్శబ్దంగా చరమగీతం పాడుతోంది. ప్రముఖ ట్రావెల్ ప్లాట్‌ఫామ్ 'ఎయిర్‌బీన్‌బీ' దేశంలోని 11 ప్రధాన నగరాల్లో జరిపిన తాజా సర్వేలో పలు షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. నేటితరం యువత లాంగ్ టూర్స్ కంటే.. ఎప్పటికప్పుడు రీఛార్జ్ అవ్వడానికి వీకెండ్ ప్లాన్స్ లేదా చిన్న చిన్న విహారయాత్రలకే జై కొడుతున్నారు. ఈ రిపోర్ట్ ప్రకారం.. ఏకంగా 87 శాతం మంది యువత వారంలోపు ముగిసిపోయే షార్ట్ ట్రిప్స్‌కే మొగ్గు చూపుతున్నారు. ఒకే ఒక పెద్ద ట్రిప్ కంటే ఏడాదిలో 3 చిన్న చిన్న పర్యటనలు చేయడానికి 70 శాతం మంది ఇష్టపడుతున్నారు.

**ప్లాన్ లేకపోవడమే ప్లాన్..**
మ్యాప్ లేని) తరం అని పిలుస్తోంది. వీరు ఒక టైమ్ టేబుల్ ప్రకారం ప్రదేశాలను చూడటానికి ఇష్టపడరు. 95 శాతంమంది తమ ట్రిప్ చాలా పర్సనల్గా, యూనిక్గా ఉండాలనుకుంటున్నారు. ఇందుకోసం 64 శాతం మంది యువత కొత్త ప్రదేశాలను ఎక్స్‌ప్లోర్ చేయడానికి వీలుగా తమ ప్లాన్స్‌లో కొన్ని భాగాలను ఉద్దేశపూర్వకంగా ఖాళీగా (ఎలాంటి ప్లాన్ లేకుండా) వదిలేస్తారు. అన్నిటికంటే విచిత్ర ఏంటంటే.. ప్రతి ముగ్గురిలో ఇద్దరు కస్టమర్లు అసలు చూడదగ్గ ప్రదేశాలు చూడకుండా తప్పక చేయాల్సిన పనుల లిస్ట్ ఏదీ పెట్టుకోకుండా, కేవలం ఒకచోట కూర్చుని ప్రశాంతంగా విశ్రాంతి తీసుకోవడానికే ట్రిప్స్ వేస్తున్నారు.

**డెస్టినేషన్ ముఖ్యం కాదు..**
తాము ఎంచుకునే డెస్టినేషన్ తమ అభిరుచికి తగ్గట్టుగా ఉండాలని 92 శాతం మంది చెబుతున్నారు. వీరికి టూరిస్ట్ స్పాట్స్ కంటే లోకల్ మార్కెట్లు, దుకాణాల్లో తిరగడమే ఇష్టం. 82 శాతం మంది వసతికే ప్రాధాన్యత ఇస్తుండగా, 78 శాతం మంది సగానికి పైగా సమయాన్ని రూమ్లోనే గడుపుతున్నారు. వీరు కోరుకునేది చక్కని బాల్కనీ, లోకల్ మార్కెట్లకు దగ్గరగా ఉండటం, మారుతింపు చేసుకోవడానికి వీలుగా ఉండే.

# ప్రపంచ శాంతికి యోగా మార్గం

మొదటి తరువాయి

'70 ఏళ్ళలోనూ ఆరోగ్యంగా ఉండాలి'
"ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా అంటే వయస్సు పైబడినా సామర్థ్యం తగ్గకూడదు. యోగా మన జీవితం నిరంతర వృద్ధి చెందేలా చేస్తుంది. 20 ఏళ్ళ వయసులో ఉన్నదానికంటే 40 ఏళ్ళలో మరింత శరీర సౌలభ్యాన్ని కలిగి ఉండాలి. 30 ఏళ్ళ వయసుతో పోలిస్తే 50 ఏళ్ళలో మరింత ఉత్సాహంగా ఉండాలి. 50 ఏళ్ళ కంటే 70 ఏళ్ళ వయసులో మరింత రోగ నిరోధకత కలిగి ఉండాలి. అందుకు యోగా సహాయపడుతుంది. మన శరీరాన్ని అనువుగా, మన శక్తిస్థాయులను అధికంగా ఉంచేందుకు యోగా సహాయపడుతుంది. అలాగే ప్రశాంతమైన, ఒత్తిడి లేని జీవితం గడపడానికి కూడా సహాయపడుతుంది. జీవనశైలి వల్ల వచ్చేరోగాలను దూరం చేస్తుంది. అంతేకాకుండా జీవితకాలం నిత్య విద్యార్థిగా ఉండాలని యోగా బోధిస్తుంది. మన గురించి మనం ఎంత ఎక్కువ తెలుసుకుంటే మనల్ని మనం అంత మెరుగ్గా మలుచుకోగలం. అందుకే ఆరోగ్యకరమైన వృద్ధాప్యమనే యోగా థీమ్ కేవలం వయసు పైబడినవారికే కాదు, అన్ని వయసుల వారికి సంబంధించిందని భావించాలి" అని ప్రధానమంత్రి మోదీ తెలిపారు.
ఈ కార్యక్రమంలో బెంగాల్ గవర్నర్ ఆర్.ఎస్ రవి, ముఖ్యమంత్రి సువెందు అధికారి, ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్రావు జాదవ్ తదితరులు పాల్గొన్నారు. వేలాది మంది యోగా సాధకులతో కలిసి ప్రధాని మోదీ ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా ఉండాలనే థీమ్తో ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు మోదీ తెలిపారు.
ప్రపంచవ్యాప్తంగా 2,500 ప్రాంతాల్లో వేడుకలు
ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2,500 ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. 210కు పైగా భారత రాయబార కార్యాలయాలు, దౌత్య మిషన్లు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయి. ఆరోగ్యం, సామరస్యం, సమష్టి సంక్షేమానికి యోగా ఒక ప్రపంచ ఉద్యమంగా మారిందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ప్రపంచ జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్యవంతమైన, చురుకైన జీవనశైలిపై అవగాహన పెంచడంలో యోగా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొంది.

# న్యాయ పోరాటం చేస్తా

**-ఘాటుగా స్పందించిన మీనాక్షి నటరాజన్**
**-తన కోసం ఎవరూ రాజీనామా చేయాల్సిన అవసరం లేదని వ్యాఖ్య**
**-లీగల్ నోటీస్.. క్రిమినల్ కేసు ఎలా అవుతుందని ప్రశ్న**
**-బీజేపీ బండారం బయటపడిందని ఆరోపణ**



**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:**
తన కోసం ఎవరూ రాజీనామా చేయాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్ఛార్జ్ మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. ఆదివారం నాంపల్లిలోని గాంధీ భవన్‌లో ఆమె మాట్లాడుతూ.. తాను మధ్యప్రదేశ్ కు చెందిన వ్యక్తిని తెలిపారు. తెలంగాణ నుంచి రాజీనామా చేయించినా తాను ఆ రాజీనామా స్థానాన్ని తాను తీసుకోనన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ప్రముఖ న్యాయవాది, ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ లాంటి వ్యక్తుల కోసం వేరే రాష్ట్రాలు సీట్లు ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. తన లాంటి వారి కోసం తెలంగాణ రాజ్యసభ స్థానాన్ని ఇస్తే.. అందుకు తాను ఒప్పుకోనని పేర్కొన్నారు. తన కేసుల అంశాన్ని ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ నాయకులు సమాచారం ఇచ్చారనేది పచ్చి అబద్ధమని మీనాక్షి నటరాజన్ తెలిపారు. బీజేపీనే కావాలని అబద్ధాలు సృష్టించిందని మండిపడ్డారు. తాను ఎప్పుడైనా బాధితుల పక్షమేనని పేర్కొన్నారు. శ్రీతకు కూడా తాను అండగా ఉన్నానని చెప్పారు. ఆమెకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోవడానికి చాలా కారణాలు ఉన్నాయని వివరించారు. శ్రీతపై అనేక ఆరోపణలు ఉన్నప్పటికీ.. ఒక మహిళగా ఆమె వెర్షన్ విన్నామని తెలిపారు. ఆమె బాధను అర్థం చేసుకొని డీసీసీ అధ్యక్షుడిని తొలగించమని చెప్పారు. కేసు ఉన్నంత మాత్రాన తన నామినేషన్ తిరస్కరణ కాలేదని స్పష్టం చేశారు. బీజేపీ, ఎన్నికల సంఘం పూర్తిగా కాంప్రమైజ్ అయ్యాయని.. అందుకే తన నామినేషన్ తిరస్కరించారని మీనాక్షి అన్నారు. కేవలం ఇది ఒక్క సీటుకు సంబంధించిన విషయం కాదని తెలిపారు. ఒకే దేశం ఒకే ఎన్నిక చేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. తన నామినేషన్ విషయంలో బీజేపీ చేస్తున్న ఆరోపణలు అబద్ధమని చెప్పారు. గడపత పాలు తాగుతున్నాయని బీజేపీ అబద్ధాలను సృష్టించిందని సోదాహరణగా వివరించారు. ఇప్పుడు సోషల్ మీడియా యుగం అని.. అన్ని విషయాలు బయటకు వస్తాయని మీనాక్షి నటరాజన్ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీని ఇబ్బంది పెట్టేందుకు బీజేపీ అనేక అబద్ధాలను సృష్టించిందని అన్నారు. రాజ్యసభ నామినేషన్ రిజెక్ట్ చేసినందుకు తనకేం బాధ లేదన్నారు. తన నామినేషన్ తిరస్కరించడం వల్ల బీజేపీ బండారం బయట పడిందని పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థపై తనకు నమ్మకం ఉందని తెలిపారు. బీజేపీ నేతలను నామినేషన్ రూమ్‌లోకి ఎలా అనుమతించారంటూ ఈ సందర్భంగా సందేహం వ్యక్తం చేశారు. స్వతంత్రంగా ఉండాల్సిన సంస్థలన్నీ కాంప్రమైజ్ అయ్యాయని మీనాక్షి నటరాజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ అవకాశం లేదని బీజేపీకి అర్థమైంది. క్రాస్ ఓటింగ్ అవకాశం లేదని ఎన్నికల అధికారులతో ఆ పార్టీ నేతలు కుమ్మక్కు అయ్యారని విమర్శించారు. పరిమళ్ నాథ్వానీకి ఇచ్చిన అవకాశం తనకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 2023 రూల్ బుక్ అడ్డం పెట్టుకుని నాథ్వానీ నామినేషన్ కరెక్షన్ కోసం 24 గంటలు సమయం ఇచ్చారని. కానీ తనకు 2026 రూల్ బుక్ ప్రకారం నామినేషన్ కరెక్షన్ కు అవకాశం ఇవ్వలేదని చెప్పారు. తనకు సంబంధం లేని కేసుతో నామినేషన్ తిరస్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వ్యక్తి ఇచ్చిన కేసులో తనకు లీగల్ నోటీస్ వచ్చిందని అన్నారు. లీగల్ నోటీస్.. క్రిమినల్ కేసు ఎలా అవుతుందని ప్రశ్నించారు. నామినేషన్ పత్రంలో లీగల్ నోటీస్ అనే కాలమ్ లేదని గుర్తు చేశారు. మధ్యప్రదేశ్ పార్టీలో 62 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని వివరించారు. రాజ్యసభ ఎంపీగా గెలవాలంటే 58 మంది సభ్యులు అవసరం అవుతారన్నారు. ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ గెలిచే సీటు ఇది అని స్పష్టం చేశారు. అయితే బీజేపీకి సంఖ్యాబలం లేకున్నా మూడో స్థానానికి నామినేషన్ వేశారని తెలిపారు. మూడో నామినేషన్ వేశారంటేనే బీజేపీ కుట్ర అర్థమవుతోందని చెప్పారు. కానీ కాంగ్రెస్ పార్టీలోని వారంతా తనతో కలిసి నడిచారని చెప్పారు.

# బీజేపీ హామీలపై సమాధానం చెప్పండి

మొదటి తరువాయి




గత మూడు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తామని అన్నారు. ఆ తర్వాత రాహుల్ గాంధీ సమయం గురించి మాట్లాడాలని సూచించారు. ముందుగా బీజేపీ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని, కాంగ్రెస్ పై విమర్శలు చేయడానికి ముందు తమ పాలనపై సమాధానం చెప్పాలని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు.

# హామీలకు డబ్బులేవా?

మొదటి తరువాయి

హనుమాన్ నగర్ ప్రజలకు కార్తీక్ రెడ్డి అండగా ఉంటాడన్నారు. సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, ఎమ్మెల్యేలు నవీన్ కుమార్ రెడ్డి, సురభి వాణీదేవి, మాజీ ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అంజయ్య యాదవ్, రాజేంద్రనగర్ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**సీఎం చంద్రబాబు రైతులకు**
# క్షమాపణ చెప్పాలి

మొదటి తరువాయి

దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5,000, కేంద్రం వాటాగా రూ.2,000 కలిపి ప్రతి లబ్ధిదారుడికి మొత్తం రూ.7,000 చొప్పున అందాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా స్పందించిన షర్మిల, ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది అర్హులైన రైతులు ఉండగా, కేవలం కొంతమందికి మాత్రమే నిధులు కేటాయించారంటూ ఆమె ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పెట్టుబడి సాయం, కనీస మద్దతు ధర, పంటల భీమా వంటి వాగ్దానాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన మాట తప్పినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా, రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆమె సూచించారు.

# ఒకే విడతలో రైతు భరోసా!

మొదటి తరువాయి

చేసేందుకు పక్కా ప్లాన్ చేస్తోంది. యాసంగిలో రెండు ఎకరాలకే పెట్టుబడి సాయం అందించడంతో రైతుల నుంచి వ్యతిరేకత వచ్చింది. దీంతో దాని నుంచి బయటపడేందుకు ఒకేసారి జమ చేస్తే బాగుంటుందని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారు. ఇక నిధుల కొరత ఏర్పడితే మొదట ఎకరం చొప్పున 9 రోజుల్లో పూర్తిగా పంపిణీ చేసే అవకాశం ఉందని వ్యవసాయ శాఖలో టాక్ వినిపిస్తోంది.
ఏడున్నర ఎకరాలకే
మరోవైపు యాసంగి సీజన్లో భరోసా సాయం అందజేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రబీ సీజన్లో పంటల సాగు తక్కువగా ఉంటుంది. వరి, మొక్కజొన్న కూరగాయల పంటలు మాత్రమే సాగు అవుతాయి. అయితే వరి తర్వాత పెద్ద మొత్తంలో సాగు చేసే పంట పత్తి. ఇది వానాకాలంలోనే వేయగా జనవరి వరకు పూర్తవుతుంది. రెండోసారి రబీలో సాగు చేయరు. అలాంటప్పుడు పత్తికి పెట్టుబడి సాయం ఎందుకని ప్రభుత్వ పెద్దలు సమాలోచనలు చేస్తున్నట్టు తెలిసింది. దీంతో రైతు భరోసా ఇక ఖరీఫ్ సీజన్కే పంపిణీ చేసే అవకాశం ఉందని వ్యవసాయ శాఖలో ప్రచారం జరుగుతోంది. ధనవంతులైన రైతులకు కూడా భరోసా ఇస్తే ప్రభుత్వానికి ప్రయోజనం లేదని, సన్న, చిన్న కారు రైతులే వేయాలనే అంచనాకు వచ్చినట్టు సమాచారం. వచ్చే వానాకాలం 7.20 గంటల వరకు పరిమితి పెట్టి ఆ లోపు భూమి కలిగిన వారికే భరోసా సాయం అందజేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. రాష్ట్రంలో 1.50 కోట్ల ఎకరాల భూమి ఉంటే అందులో 20 నుంచి 25 లక్షల ఎకరాల భూమి రియల్ ఎస్టేట్, కాలువలు, కుంటలు, బీడు భూములు, సాగుకు పనికి రాని పడవు భూములున్నాయి. వీటిని భరోసా జాబితా నుంచి ప్రభుత్వం ఇప్పటికే తొలగించింది.
శాటిలైట్ సర్వేనే కీలకం
ఇటీవల వ్యవసాయ విశ్వవిద్యాలయం శాటిలైట్ చిత్రాల ఆధారంగా ప్రతి గ్రామంలో సర్వే నంబర్వారీగా పంట విస్తీర్ణం లెక్కించేందుకు స్విట్జర్లాండ్ దేశానికి చెందిన స్టార్ మ్యాప్ సంస్థతో ఒప్పందం చేసుకుని, రాష్ట్రవ్యాప్తంగా పంటల సాగు వివరాలను సేకరించింది. 95 శాతం ఎలాంటి పంటలు వేశారో గుర్తించింది. శాటిలైట్ సర్వే చేసిన వివరాలను పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాకు ఐదు గ్రామాలను ఎంపికచేసి ఏకవేళలో సర్వే చేయించగా ఒకే విధంగా వచ్చింది. దీంతో ఇకనుంచి శాటిలైట్ సర్వే ఆధారంగానే పెట్టుబడి సాయం అందించనుంది. ఈ సర్వే ద్వారా ప్రకృతి విపత్తులకు నష్టపోయిన రైతులను గుర్తించి పరిహారం అందజేయవచ్చు. సాగు చేసిన భూముల ఆధారంగా విత్తనాలు, ఎరువులు ఎంత కావాలో ముందుగా సిద్ధం చేసుకునే వీలుంటుంది. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం పంట సాగు చేసిన రైతులకు అందుతుందని ప్రభుత్వం బలంగా భావిస్తోంది.

# హెల్తీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

మొదటి తరువాయి

నిలబెడుతున్నారని కొనియాడారు. సాంకేతికత, ఆధ్యాత్మికతల కలయికతోనే సమాజ భవిష్యత్తు ముడిపడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు.
ఆధ్యాత్మికత, యోగా సాధన ద్వారానే 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్'(హెచ్ఏపీ) సాధ్యమవుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. గతంలో విశాఖపట్నంలో 'యోగాంధ్ర-2025' పేరిట భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రధాని మోదీ సమక్షంలో గిన్నిస్ బుక్, ప్రపంచ రికార్డులను సృష్టించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వేర్వేరు అంతర్జాతీయ యోగా వేడుకలను పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల కేంద్రాలలో కోటి మందికి పైగా ప్రజలు యోగా సాధన చేస్తున్నారని, ఈ సంఖ్యని ఇంటింటికీ చేర్చి ప్రజారోగ్యాన్ని కాపాడటమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో బాబా రామ్‌దేవ్ చేసిన అమోఘమైన కృషిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు. రాష్ట్రంలో యోగా కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తామని, స్టాండర్డ్ యోగా ప్రోటోకాల్‌ను రూపొందించడానికి ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఇందుకోసం 'యోగాంధ్ర' పేరిట ప్రత్యేక డిజిటల్ పోర్టల్‌ను కూడా తీసుకురానున్నారు. అలాగే, రాష్ట్రంలోని స్వస్థ గ్రామ, వార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగా మందిరాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్లను పూర్తిగా దూరంగా పెట్టాలని, రసాయన రహిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా అనారోగ్యాలను దరిచేరనివ్వకుండా చూసుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని (గ్రీన్ కవర్) 50 శాతానికి పెంచుతామని చెబుతూ.. రాబోయే ఆగస్టు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మక 'సంజీవని' ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వైద్య నిపుణులను ప్రజలకు చేరువ చేయడంతో పాటు యోగాను కూడా అందులో భాగం చేస్తున్నాన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు ఒక గంట పాటు యోగా, ధ్యానం, ప్రాణాయామంకు కేటాయిస్తే అనారోగ్యాల చుట్టూ తిరగాల్సిన అవసరమే రాదని చంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం వ్యసన ముక్త భారత ప్రచార యాత్ర వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.

# ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి తరువాయి

కోరినట్టు సమాచారం.
**రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ**
ఢిల్లీ పర్యటనలో ప్రధానంగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాత్ సింగ్‌తో సీఎం భేటీ కానున్నట్టు తెలిసింది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది సుందరీకరణ, పునరుజ్జీవన ప్రాజెక్ట్ అభివృద్ధి పనులకు కేంద్ర రక్షణ శాఖ సానుకూలంగా స్పందించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని బాపూఘాట్ వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించడానికి కావాల్సిన 'గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ ' కోసం 83 ఎకరాల భూము లు ఇవ్వడానికి రక్షణ శాఖ అంగీకారం తెలిపింది. గోల్కొండ ఆర్టిలరీ పరిధి లోని రూ. 533 కోట్ల విలువైన భూములు బదలాయింపునకు ఆమోదం తెలిపిం ది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి సీఎం కృతజ్ఞతలు తెలపనున్నారు. అలాగే సికింద్రాబాద్ ఫ్లైఓవర్ నిర్మాణాలకు కంటోన్మెంట్ భూముల అప్పగింత, సైనిక్ స్కూల్, ఇతర రక్షణ భూముల బదలాయింపు అంశాలపై మరోసారి విజ్ఞప్తి చేయనున్నట్టు సమాచారం.
రైతు సమస్యలపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో చర్చలు
అభివృద్ధితో పాటు రైతులు ఎదుర్కొంటోన్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారు. ముఖ్యంగా పారా బాయిల్డ్ బియ్యం, ధాన్యం ఉత్పత్తి, బకాయిల విడుదల అంశంపై కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్యమంత్రి భేటీ కానున్నట్టు సమాచారం. గత పర్యటనలో భాగంగా పారాబాయిల్డ్ బియ్యాన్ని సేకరించాలని సీఎం కోరారు. అలాగే ఈసారి భారీ దిగుబడి నేపథ్యంలో అంచనాకు మించిన సేకరణ, రాష్ట్రం లో బియ్యం సేకరణలో కలుగుతోన్న ఇబ్బందులపై చర్చించనున్నారు. దీంతో పాటు పాఠశాలలు, హాస్టళ్లు, ఐసీడీఎస్ కేంద్రాల ద్వారా ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్ (ఎఫ్ఆర్‌కే) పంపిణీని పునరుద్ధరించాలని కోరనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.

## ఘనంగా జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం- ఫాదర్స్ డే వేడుకలు




**దేవరకొండ జూన్ 21 ( మహాప్రభ )** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు ఈరోజు ఉదయం 7 గంటల 30 నిమిషాలకు అంతర్జాతీయ యోగా దినోత్సవం మరియు ఫాదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. యోగ గురువులు ఓంకారం మరియు వెంకటేశ్వర్లు విద్యార్థులచే యోగాసనాలు వేయించి యోగా గురించి వివరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్ వి టి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవ మరియు అంతర్జాతీయ పితృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. యోగ వల్ల శారీరిక దృఢత్వం మానసిక ప్రశాంతత మరియు ఏకాగ్రత పెరుగుతాయని ఒత్తిడిని తగ్గించి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తుందని, అలాగే శరీర వశ్యతను మెరుగుపరిచి కండరాల నొప్పులను నివారించడంలో అద్భుతంగా పనిచేస్తుందని, గుండెపోటు రాకుండా ఉంటుందని, జ్ఞాపక శక్తి పెరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఉదయాన్నే యోగా చేయాలని అన్నారు. అనంతరం అంతర్జాతీయ పితృ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి పితృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. తల్లి నవ మాసాలు మోసి జన్మనిస్తే తండ్రి బిడ్డలు ప్రయోజకులు అయ్యేంతవరకు వారి ఆలనా పాలన చూస్తారని,తల్లి ప్రేమ ఎంత గొప్పదో, తండ్రి పాత్ర కూడా పిల్లల జీవితంలో అంతే ముఖ్యమని, కుటుంబ భద్రతకు, పిల్లల భవిష్యత్తుకు ఒక తండ్రి పడే కష్టాన్ని గుర్తుచేసుకుంటూ వారిని సత్కరించుకోవడానికి ఈ దినోత్సవం ఒక ప్రత్యేకమైన అవకాశమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి మం భాస్కర్, తాళ్ల సురేష్, కరాట మాస్టర్ గోపి, పందిరి వెంకన్న, బత్తుల సురేష్ ,రాజేష్, మురళి, రాఘవేందర్, పందిరి జ్యోతి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పిఇటి రజిత, ట్రైబల్స్ స్కూల్ విద్యార్థులు పి.డి. మహేశ్వరి ,జ్ఞానేశ్వరి, క్రీడాకారులు కళాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎం శ్రీ జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాల ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





**గాంధారి జూన్ 21 (మహాప్రభ)** గాంధారి మండల కేంద్రంలో పీఎం శ్రీ జిల్లా ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి యోగా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత గారు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా నిర్వాకుడు మార బాల్ రెడ్డి గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. నేటి ఆధునిక కాలంలో ఒత్తిడిని అధిగమించడానికి, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే యోగాను నిత్య జీవితంలో ఒక భాగంగా చేసుకోవడం ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం బాల్ రెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా యోగాభ్యాసం చేశారు. శరీరానికి ఉపశమనం కలిగించే సూక్ష్మ వ్యాయామాలు, రోగనిరోధక శక్తిని పెంచే సూర్య నమస్కారాలు, శరీర సమతుల్యతను కాపాడే పలు రకాల యోగాసనాలు మరియు మానసిక ప్రశాంతతను ఇచ్చే ప్రాణాయామం ఆసనాలను క్రమశిక్షణతో ప్రదర్శించారు. 2026 అంతర్జాతీయ యోగా దినోత్సవమును 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే థీమ్‌ను ఖరారు చేశారన్నారు.. పెరుగుతున్న వయసులోనూ ఉత్సాహాన్ని, రోగనిరోధక శక్తిని, స్వావలంబనను పెంపొందించడంలో యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ థీమ్ వివరిస్తుందన్నారు. వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడంలో, సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో యోగా పాత్రను ఇది నొక్కి చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత గారు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చిన్న గొట్టుముక్కలలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహణ





**శివంపేట జూన్ 21 (మహాప్రభ):** శివంపేట మండల పరిధిలోని చిన్న గొట్టుముక్కల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మధిర అశోక్, మధిర పెంటయ్య కుటుంబాల గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడం ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి పాల్గొని, పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# 21వ శతాబ్దంలో ప్రపంచానికి ఆశాకిరణం మానవవాదమే లేదా భారతదేశానికి అత్యవసర తాత్విక దిశ మానవవాదమే

**కె. శ్రీనివాసాచారి ఫోన్: 77 80 66 4115**



**తూప్రాన్ జూన్ 21(మహాప్రభ)** 1980 నుండి ప్రతి సంవత్సరం జూన్ 21 న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ మానవవాద దినోత్సవం (ఔశీతీశ్రీస ఎబఝఅఱర్ ఖఎ) జరుపుకుంటున్నారు. ఎందుకంటే జూన్ 21 ఉత్తరార్ధగోళంలో సంవత్సరంలోనే అత్యంత సుదీర్ఘమైన రోజుకు గుర్తుగా చీకట్లపై వెలుగు విజయం సాధించినట్లే, అజ్ఞానంపై విజ్ఞానం, మూఢ నమ్మకాలపై హేతువు, ద్వేషంపై మానవత్వం విజయం సాధించాలని ఈ రోజు సందేశం ఇస్తుంది. ఈరోజు దేవుళ్లను, మతాలను, మత గ్రంథాలను, మూఢ నమ్మకాలను, అతీంద్రియ శక్తులను కీర్తించే రోజు కాదు; మనిషి బుద్ధిని, మానవ మేధస్సును, గౌరవాన్ని, శాస్త్రీయ ఆలోచనను, కరుణను, స్వేచ్ఛను స్మరించుకునే రోజు. **అంతర్జాతీయ మానవవాద సంస్థ** (Humanist International) ప్రకారం "మానవవాదం అనేది ప్రజాస్వామ్యపరమైన, నైతిక జీవన దృక్పథమే. ప్రతి మనిషికి తన జీవితానికి తానే అర్థం, తన భవిష్యత్తుకు తానే కర్త అని తెలుసుకుని, తదనుగుణంగా జీవించడానికి హక్కూ, బాధ్యతా ఉన్నాయని ఇది ప్రకటిస్తుంది." వివరంగా చెప్పాలంటే మానవ జీవితానికి దేవుడు కాదు -- మనిషే కేంద్రమని, పవిత గ్రంథం కాదు -- మనిషి జీవితానుభవం, పరిశీలన, హేతువే ప్రతీ విషయానికి ప్రమాణమని, పరలోకం కాదు -- ఇహ లోకమే అంటే ఈ లోకమే ప్రధాన వేదికని, ప్రార్థన కాదు -- మానవుడి మంచి చర్యలే అన్ని సమస్యలకూ పరిష్కారం చూపుతాయని మానవవాదం వివరిస్తున్నది. నేటి మానవ జీవితం తానే సృష్టించుకున్న వ్యవస్థల సాలెగూడులో మరింత సంక్లిష్టంగా మారుతూ మనిషి అంటే కేవలం "వ్యవస్థల్లో కీలుబొమ్మ" అని మానవస్వామ్యాన్ని కించపరుస్తున్న వేళలో అన్ని వ్యవస్థలకు "మనిషే కేంద్రం"గా చూసే మానవవాద తాత్వికత ఈరోజు అవసరం మాత్రమే కాదు, అత్యవసరం. ఆర్థిక వ్యవస్థలో డబ్బు, రాజకీయంలో ఓటు, సామాజికంగా కుల మతాలు, సాంస్కృతికంగా దేవుడు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు ముఖ్యమని భావిస్తూ మనిషిని ద్వితీయ శ్రేణికి చెందినవాడుగా భావిస్తున్న ప్రపంచవ్యాప్త పరిస్థితుల్లో మానవవాదం అత్యంత ఎక్కువగా ఆదరణ పొందుతున్న కాలంలో మనం ఉన్నాం. అంతర్జాతీయంగా అన్ని రంగాలలో ద్విధ్రువ ప్రపంచంగా ఉన్న మానవజాతి మొత్తం ఈరోజు ఏక ధ్రువ ప్రపంచంగా మారుతున్నది. ఆర్థిక వ్యవస్థలో సామ్యవాద – పెట్టుబడిదారీ దేశాలు రెండూ విఫలం కావడం మనం చూస్తున్నాం. రాజకీయరంగంలో రాజరికాల స్థానంలో నియంతృత్వ – ప్రజాస్వామ్య విధానాలు సంఘర్షించుకుంటూ అటు పూర్తి నియంతృత్వాలు, ఇటు పూర్తి ప్రజాస్వామ్యాలు లేని సందిగ్ధ స్థితిలో ప్రజలు కేవలం ఏక్ దిన్కా సుల్తాన్లుగా, ఓటు వేసే యంత్రాలుగా మారిపోయారు. సామాజిక రంగంలో జాతి – వ్యక్తిత్వం మధ్యన, సాంస్కృతిక రంగంలో రోజు రోజుకు మతం – మానవత్వాల మధ్య నిత్య పోరాటాలే జరుగుతున్నవి. మానవస్వామ్యం కోసం జరగవలసిన ఏర్పాట్లలన్నింటిలో డొల్లతనమే కనబడుతున్నది. వ్యవస్థ అనేది వ్యక్తి కంటే గొప్పదని, వ్యవస్థ కోసం, దేశం కోసం వ్యక్తిని నిరభ్యంతరంగా బలి చేయవచ్చనే భావజాలం పెరుగుతున్న సంక్లిష్ట పరిస్థితుల్లో మానవవాదం నేడు అన్ని వ్యవస్థల లోపాలను సవరిస్తూ నూతన మానవ జీవన తాత్వికతను మన ముందు ఉంచింది. మానవస్వామ్యాన్ని ముక్కలు ముక్కలు చేసి, మనిషి స్థానం నుండి మనిషిని తీసేసి – కుల మనిషిగా, మత మనిషిగా, జాతి మనిషిగా, వర్గమనిషిగా చూసే అన్ని విధానాలను మానవవాదం వ్యతిరేకిస్తుంది. "మనిషే అన్నింటికీ, అన్ని విలువలకు ప్రమాణ"మనే ప్రొటాగరస్ సూత్రం మానవవాదానికి వెన్నుముకగా భావించవచ్చు. మనిషిని జాతి, మత, కుల, లింగ, దేశ, వర్గ, వర్ణ సరిహద్దుల భేదాలకతీతంగా ప్రతి మనిషికి సమాన గౌరవం ఇవ్వాలంటుంది మానవ వాదం ఎలాగైనా తాము అగ్రస్థానాన నిరంతరం ఉండాలని, ఆర్థికత మీద నొక్కు పెట్టి ఉంచాలనుకునే, ఏ విధంగానైనా తమ విస్తరణ పెంచుకోవాలని భావించే రాజకీయ, పురోహిత, మతస్తుల, కులస్తుల, కమ్యూనిస్టు, మార్క్సిస్టు, పెట్టుబడిదారీ గుప్పెట్ల నుండి స్వేచ్ఛా, స్వతంత్ర ఆలోచన చేయగలిగే మానవుడిని మానవవాదం కోరుతుంది. హేతువు, శాస్త్రీయ దృక్పథం, ఏ విషయాన్నైనా ఆధారాలతో పరిశీలించాలనే తత్వ విచారణ ఆధారంగా మానవవాదం నిరంతరం విస్తృతం అవుతూ మానవుని మదిలో పరిపుష్టం అవుతున్నది. 'దేవుడు, మతము, విశ్వాసాలు మాత్రమే మానవ నైతికతకు మూలం" అనే భావాన్ని సశాస్త్రీయంగా, సమూలంగా పెకిలించి మానవ నైతికతకు, మంచి -- చెడు నిర్ణయాల ఆచరణకు దేవుని ఆజ్ఞలపై ఆధారపడకుండా "మనిషి తనకు తానుగానే హేతుమంతుడు కనుక నీతిమంతుడు" అవుతున్నాడని, మతనీతి స్థానంలో మానవనీతికి ప్రాముఖ్యతనిచ్చింది. మానవ సంక్షేమం అంతా మనిషి చేతిలోనే ఉందని, మానవ భవిష్యత్తుకు, మానవుడు తనకు తానే కర్త అని, మనిషి స్వేచ్ఛకు అడ్డం వచ్చే అన్ని సంకెళ్లను మానవవాదం నిరభ్యంతరంగా త్యజిస్తుంది. మానవ జీవిత అంతిమ లక్ష్యం ముక్తి అని భావించే అన్ని మతాలకు, విముక్తి అని నినదించే వామపక్ష సిద్ధాంత రాద్ధాంతాలకు అతీతంగా మానవుడి స్వేచ్ఛను మానవవాదం ప్రతిపాదిస్తున్నది. స్వేచ్ఛ అంటే కేవలం యదేచ్ఛ ప్రవర్తన కాదని, కుల మత జాతి వర్ణ వర్గ లింగాది భావనల నుండి, ప్రకృతి గురించిన సత్యాల "అజ్ఞానం" నుండి బయటపడడమే నిజమైన స్వేచ్ఛ అని మానవవాదం నినదిస్తున్నది. స్వేచ్ఛాలోచన, ప్రశ్నించడం అనేవి – మానవస్వేచ్ఛకు కార్యకారణ సంబంధాలు కలిగి ఉన్నదని, స్వేచ్ఛ లేకుండా మనిషి జీవించలేడని, అదే మానవ ప్రాథమిక హక్కని మానవవాదం స్పష్టం చేస్తున్నది. ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మానవవాదానికి హృదయం వంటిదని చెప్పవచ్చు. మనుషుల, వ్యవస్థల, సమాజ, ప్రకృతి సమస్యల పరిష్కార బాధ్యత మనిషిదేనని ఇందులో దైవ, మత, నియంతల పాత్ర ఏమీ లేదని మానవవాదంవాటిని తిరస్కరిస్తుంది. స్వేచ్ఛా సంకల్పం కలిగిన మనిషి ప్రకృతిని నిరంతరం అధ్యయనం చేస్తూ విజ్ఞానాన్ని సముపార్జించుకుని ప్రకృతి శక్తుల విధ్వంసానికి అతీతంగా బ్రతుకును బాగు చేసుకుంటున్నాడు. మన సమస్యలను మనమే పరిష్కరించుకోవాలే గాని మరో వ్యక్తికి, మతానికి, వ్యవస్థకు అప్పగించరాదని మానవవాదం నిరంతరం కోరుతుంది. మానవవాద చరిత్ర, మానవవాద భావన ప్రపంచంలోని అనేక తాత్విక సంప్రదాయాలలో కనిపిస్తుంది. ప్రత్యక్షమే ప్రమాణమని ప్రకటించిన ప్రపంచంలోనే తొలి భౌతిక వాదులైన చార్వాకుల నుండి, అనుభవం ద్వారా జ్ఞానం పొందమని చెప్పిన బుద్ధుని కాలం నుండి, ప్రశ్నే సత్యానికి దగ్గర చేస్తుందని చెప్పిన సోక్రటీస్ కాలం నుండి, నైతిక జీవనమే ఉత్తమమని ప్రకటించిన కన్ఫ్యూజియస్ వరకు అలాగే ప్రేమతో ప్రేరేపితమైన జ్ఞానంతో నడిపించబడిన జీవితం ఆదర్శమని ప్రకటించిన బెట్రాండ్ రస్సెల్ వరకు, ఆధునిక విజ్ఞానం ఆధారంగా మానవ జీవన తత్వాన్ని ఎప్పటికప్పుడు అల్లుకుంటూ ముందుకు సాగాలనే రాడికల్ హ్యూమనిజాన్ని చెప్పిన మానవేంద్రనాథ్ రాయ్ వరకు... మానవవాద ప్రస్తానం నిరంతరం ప్రవహిస్తూ చిరంతరమౌతున్నది. 21వ శతాబ్దంలో మానవాళి ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారానికి మానవవాదమే ఏకైక దిక్సూచి అవుతున్నది. ఈరోజు ప్రపంచం తీవ్రమైన సమస్యలతో పోరాడుతోందనేది నిజం. మానవ సాంకేతిక పరిజ్ఞానాన్ని మానవాళి సుఖః సంతోషాలకు ఎలా వాడుకోవాలో తెలియని అహేతుక, అమానవీయ, అప్రయోజక, అజ్ఞాన నేతల చేతిలో అధికారం పోగైన కారణంగా – యుద్ధ భయం, అణ్వాయుధ భయం, వాతావరణ మార్పులు, మత ఉగ్రవాదం, నిరంకుశ రాజకీయాలు, ఆర్థిక అసమానతలు, తప్పుడు సమాచారం ప్రబలుతున్నాయే కానీ విజ్ఞానశాస్త్ర సత్యాల వల్ల, ఆవిష్కరణల వల్ల కాదు. అహేతుకత రాజ్యమేలుతున్నప్పుడు, మతం మనిషి మెదడును కొంచెం కొంచెంగా భక్షిస్తున్నప్పుడు ప్రపంచ మానవ చరిత్ర, నాగరికతలు అంతమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.మానసిక ఆరోగ్య సంక్షోభం, నైతిక సంక్షోభాలను ఉధృతం చేసి అన్ని సంక్షోభాలకు కారణమవుతున్న "మత రాజకీయాలు" నేడు ప్రపంచానికి, భారతదేశానికి కూడా శత్రువులవుతున్నాయి. వారే సంక్షోభాలను సృష్టించి ప్రార్థనలు చేయడం, చేయించడం చూస్తుంటే మత రాజకీయాల ద్వంద స్వభావానికి అర్థమవుతుంది. ఈ పరిస్థితులను చక్కబెట్టడానికి మానవవాదం – విజ్ఞానశాస్త్రం, హేతువు, సహకారం, మానవవాద దృక్పథం అవసరం ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. ప్రపంచవ్యాప్తంగా మానవవాదానికి – మత మూఢత్వం, జాతీయతా అహంకారం, "మేము -- వాళ్లు" అనే విభజనలు, సోషల్ మీడియాలో అపోహలు, అబద్ధాలను వేగంగా వ్యాప్తి చేయడం, మనిషి విలువను సంపదతో కొలిచే వినియోగవాదం, పర్యావరణ నిర్లక్ష్యాలు భవిష్యత్ తరాల హక్కులను ప్రమాదంలో పడేస్తుంది. నైతికతలేని సాంకేతికత, AI, జన్యు సాంకేతికత కొత్త ప్రశ్నలను తెస్తున్నాయి. భారతదేశంలో మానవవాదానికి మనిషిని జననం ఆధారంగా విభజించే కులవ్యవస్థ, మత ధ్రువీకరణ, మూఢనమ్మకాలు, జ్యోతిష్యం, వాస్తు, బాబాలు, అద్భుతాల మోసాలు, లింగ అసమానత, వ్యక్తి పూజ, అంధ అనుసరణ, ప్రశ్నించనివ్వని విద్య, ఆర్థిక అసమానతలు, అవకాశాల కొరత ప్రత్యేక సవాళ్లుగా చెప్పవచ్చు. చివరగా భారత రాజ్యాంగం -- ఒక మానవవాద పత్రంగా మనం గుర్తించాలి. రాజ్యాంగంలో ఉన్న న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికత్వం, శాస్త్రీయ దృక్పథం ఈ విలువలు అన్నీ మానవవాద విలువలే. ప్రపంచ మానవవాద దినోత్సవం సందర్భంగా మన జీవితాలకు అర్థం ఇవ్వాల్సింది మనమే అని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. మన సమస్యలను పరిష్కరించాల్సింది మనమేనని, మరింత న్యాయమైన, హేతుబద్ధమైన, కరుణతో కూడిన ప్రపంచాన్ని నిర్మించాల్సింది కూడా మనమేనని గుర్తించాలి. భారతదేశానికి మానవవాదం ఒక ప్రత్యామ్నాయం కాదు, అత్యవసరం. కులానికి బదులు సమానత్వం, మత విద్వేషానికి బదులు సౌభ్రాతృత్వం, మూఢనమ్మకాలకు బదులు శాస్త్రీయ దృక్పథం, అంధవిశ్వాసానికి బదులు హేతువును ప్రతిష్టించడమే మానవవాద లక్ష్యం. ఇదే మానవజాతి భవిష్యత్తు.

**( రచయిత తెలంగాణ హేతువాద సంఘ అధ్యక్షుడు, మనో వైజ్ఞానిక అధ్యాపకులు, విశ్లేషకులు )**

# గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**-సర్పంచ్ అమృత అశోక్ గౌడ్**

**శివంపేట, జూన్ 21(మహాప్రభ):** గ్రామాభివృద్ధికి గ్రామస్తులందరూ భాగస్వాములు కావాలని లింగోజిగూడ గ్రామ సర్పంచ్ అమృత అశోక్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని లింగోజిగూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మంచినీటి సరఫరా కోసం 470 మీటర్ల పైప్‌లైన్ పనులను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అమృత అశోక్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు మరియు పాలకవర్గం సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో లింగోజిగూడను అభివృద్ధిలో ముందంజలో నిలిపేలా చర్యలు చేపడతామని ఆమె పేర్కొన్నారు. గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గన్యా నాయక్, భసంపల్లి అరవింద్ గౌడ్, వార్డు సభ్యులు పోచయ్య, అరుణ్, లలిత, నాగమణి, సంతోష్, నాయకులు నాగ్యారి యాదగిరి, రాయిని రాములు, నర్సింలు, దశరథ, రాజు, శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుకు యూరియా ఇవ్వలేని చేతగాని ప్రభుత్వం

**-యూరియా కోసం రైతులు క్యూల్లో..కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రలో ఉంది.**
**-యాప్ పేరుతో యూరియాపై ఆంక్షలు.. రైతులపై కాంగ్రెస్ దౌర్జన్యం**
**-దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ జూన్ 21( మహాప్రభ )**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను సక్రమంగా అమలు చేయడం లేదు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను కూడా సరిగా సరఫరా చేయడం లేదు. ఇప్పుడు యూరియా విషయంలో కూడా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మండిపడ్డారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.....రైతులకు రెండు బస్తాల యూరియానే ఇస్తామని, అదీ యాప్ ద్వా రా మాత్రమే అందిస్తామని కొత్త ఆంక్షలు విధించడంపై ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యూరియా సరఫరాలో రవాణా సమస్యలు తలెత్తినప్పుడు, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా సంబంధిత జీఎంలతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేవారని ఆయన గుర్తు చేశారు.ఆనాడు వ్యవసాయ శాఖ మంత్రి, అధికారులు



క్షేత్రస్థాయికి వెళ్లి తగిన చర్యలు తీసుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేవారు.బీఆర్ఎస్ పాలించిన తొమ్మిదిన్నరేళ్ల కాలంలో ఒక్క సీజన్‌లో కూడా యూరియా కోసం గానీ, ఇతర ఎరువుల కోసం గానీ రైతులు ఇబ్బంది పడలేదని పేర్కొన్నారు. ఎరువుల కోసం పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎప్పుడూ రాలేదు. రైతులకు సకాలంలో ఎరువులు అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి 75 సార్లు వెళ్లారని చెబుతు న్నారని, అయితే రైతుల అవసరాల కోసం కేంద్రాన్ని ఎందుకు ఒప్పించ లేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ ప్రయోజనాలు, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ వంటి అంశాల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి భూములు తెచ్చుకునే సామర్థ్యం ఉన్నప్పుడు, రైతులకు అవసరమైన యూరియాను ఎందుకు సాధించలేకపోతున్నారని నిలదీశారు.తెలంగాణ రైతులకు అవసరమైన యూరియాను వెంటనే అందిం చాలి. గతంలో అమలైన విధంగానే యూరియా సరఫరా వ్యవస్థను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పలు గ్రామాలలో బాధితులకు ఆర్థిక సహాయం

**దేవరకొండ డివిజన్ ( మహాప్రభ ) జూన్ 21**
గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు. గుర్రంపోడు మండలం జూనూతల గ్రామానికి చెందిన వాకిటి చంద్రయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న గోపాల్ రెడ్డి..




ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం కొప్పల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోట్ల శ్రీనివాస్ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతుండటంతో ఆయనను కలిసి ధైర్యం చెప్పారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా, ఇటీవల మరణించిన తరి నరసింహా కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన భార్య వెంకటమ్మకు ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోలే రామచంద్రం, అయితగోని కృష్ణ గౌడ్, వెల్దండ వెంకటరెడ్డి, వేముల యాదయ్య, ముడుసు పవన్, గంటే కుంపు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

**-యోగాతో ఆరోగ్యవంతమైన జీవన విధానం సాధ్యం**
**-న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్**

**షాద్ నగర్ జూన్ 21(మహాప్రభ)**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ అధ్యర్యంలో స్థానిక పరిగి రోడ్ సత్యనారాయణ స్వామి టెంపుల్ గ్రౌండ్ లో కుంగ్ ఫు విద్యార్థులతో కలిసి యోగ దినోత్సవం జరిపారు.ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ యోగా అనేది భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన గొప్ప జీవన విధానమని పేర్కొన్నారు. నిత్యం యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. ప్రస్తుతం మారుతున్న జీవనశైలిలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని సూచించారు.యువత, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించే వేదికగా నిలుస్తోందని పేర్కొంటూ మండల ప్రజలందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



## పెద్దగట్టుకు త్వరలోనే బస్సు పునరుద్ధరణ ఎమ్మెల్యే, డీఎం హామీ

**- ప్రజా సమస్యపై స్పందించిన మూడవత్ విజయ్ కుమార్.**



**దేవరకొండ డివిజన్ జూన్ 21 ( మహాప్రభ )**
పీఏ పల్లి మండలం లో రోడ్డు అధ్వాన్నంగా మారడంతో దేవరకొండ డిపో నుండి పెద్దగట్టు గ్రామానికి నడిచే ఆర్టీసీ బస్సు సర్వీసు గత వారం రోజులుగా నిలిచిపోయింది. ముఖ్యంగా మేడారం నుండి పులిచర్ల వరకు ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో అధికారులు బస్సును తాత్కాలికంగా నిలిపివేశారు. దీనివల్ల దేవరకొండ, దుగ్గాల, తిరుమలగిరి, మేడారం, పులిచర్ల, పెద్ద గుమ్మడం, ఉట్లపల్లి, పెద్దగట్టు గ్రామాల ప్రజలు, విద్యార్థులు, కూలీలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రజా సమస్యపై స్థానిక నాయకులు మూడవత్ విజయ్ కుమార్ తక్షణమే స్పందించారు. ఆయన దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్, డిపో మేనేజర్ (డీఎం)లతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. విజయ్ కుమార్ విజ్ఞప్తిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ.. మేడారం సర్పంచ్‌తో మాట్లాడి రోడ్డు సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రోడ్డు తాత్కాలికంగా బాగుపడిన వెంటనే బస్సు సర్వీసును పునరుద్ధరిస్తామని డీఎం స్పష్టం చేశారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఆహ్వానం

**శివంపేట , జూన్21(మహాప్రభ):**
శివంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో నిర్వహించనున్న భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి గారిని శివంపేట్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మురళీ గౌడ్, అంబేద్కర్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలైన సామాజిక సమానత్వం, విద్యా ప్రాధాన్యతను ప్రతి ఇంటికి చేర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. విద్య ద్వారానే అణగారిన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం సుహాసిని రెడ్డి గారు గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివంపేట్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళీ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాఘవరెడ్డి, ఉపసర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు బాలేష్, రాజు, మాజీ ఎంపీటీసీ బాలేష్, పిల్లి సుధాకర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఈరన్ లచ్చయ్య, కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్ 15వ వర్ధంతి ఘన నివాళి

**దేవరకొండ జూన్ 1( మహా ప్రభ)**
దేవరకొండ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తొలి మలిదశ తెలంగాణ ఉద్యమాలలో తెలంగాణ రాష్ట్ర సాధన ముఖ్య ధ్యేయంగా సూచిస్తూ అన్ని రాజకీయ



వేదికలతో సమన్వయం చేసి రాష్ట్ర సాధన కి కృషి చేసినటువంటి సిద్ధాంతి తెలంగాణ రాష్ట్రం వస్తే నీళ్లు, నిధులు నియామకాలు లతో తెలంగాణ సస్యశ్యామలంగా మారుతున్నది దోపిడీదారుల నుండి విముక్తి కలుగుతున్నది అని ఆలోచించి రాష్ట్ర సాధన ధ్యేయంగా పనిచేసినటువంటి నాయకుడు జయశంకర్ సార్ అని కొనియాడారు వారి ఆశయ సాధన కోసం యువత పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గరిడి విజయభాస్కర్, పున్న వెంకటేష్, ఎండి రంజాన్ బేగ్, అప్పం వీరయ్య, నట్వ సుధాకర్, మునగాల గణేష్, దోమకొండ హరి, జయప్రకాష్ నారాయణ, భూషరాజు నిరంజన్, గుండెబోయిన సురేష్, బొల్లెపల్లి శంకర్, కాటం వెంకటేష్ గౌడ్ చెరుకు నాగరాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు

## మంజీరా విద్యాలయంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం






**రామాయంపేట జూన్ 21 మహాప్రభ**
స్థానిక మంజీర విద్యాలయంలో 12 వ అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని పురస్కరించుకొని యోగ గురువు రేఖ ఆధ్వర్యంలో యోగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.. యోగ యొక్క ప్రాముఖ్యతను వాసవి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది .యోగతో పొందే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం గురించి అవగాహన పెంచడం ఈరోజు లక్ష్యం."యోగం "అనే పదం సంస్కృత మూలం యూజ్ నుండి వచ్చింది, దీని అర్థం "కలయిక" , లేదా ఏకప్ చేయడం "మనసుబి శరీరం, లేదా ఆలోచనలుబిమానవులుబిప్రకృతి మధ్య సామరస్యాన్ని యోగ ప్రతిపాదిస్తుంది యోగా అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదు. శ్వాస వ్యాయ మాలు కూడా ఉంటాయి ఇది ఒత్తిడి, ఆందోళన నిరాశను తగ్గించడానికి సహాయపడతాయి విద్యార్థులకు యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, సుధాకర్ శ్రీనివాస్, జయ ప్రకాష్. శ్రీశైలం, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ గ్రామ కమిటీలు అధ్యక్షులుగా ఏకగ్రీవం

**గాంధారి-జూన్ 21 (మహాప్రభ)**
ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం గాంధారి మండలం జువ్వాడి గ్రామంలో గ్రామ సర్పంచ్ శాంతవ్వ సాయిమల్ ఆధ్వర్యంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చాకలి రాజు,అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గైని రంజిత్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, నరేష్, మండల ఎస్.సి సెల్ అధ్యక్షులు సంతోష్, గ్రామ అధ్యక్షులు భుమేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా ఏకగ్రీవం

**గాంధారి -జూన్ 21(మహాప్రభ)**
ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం గాంధారి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బిస గణేష్ ఆధ్వర్యంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చాకలి రాజు గారి అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ కమిటీని నియమించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కె. రమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాను గౌడ్, జనరల్ సెక్రెటరీ గణేష్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## రామాయంపేట హెల్త్ క్యాన్సర్ క్లీనింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్

**రామయంపేట జూన్ 21 మహాప్రభ**
రామాయంపేట గవర్నమెంట్ హాస్పిటల్లో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్ట్రీ నింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్ ను ఈరోజు ప్రారంభించారు ,
దీనికి పట్టణంలోని ప్రజలు చుట్టుపక్కల వారు భారీగా హాజరయ్యారు అలాగే టెస్టులు కూడా చేయించుకున్నారు , వారికి అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు ,మోతాదు మించిన గడప క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ కు సంబంధించిన వైద్యం కావాల్సి ఉంటే వారి యొక్క హాస్పిటల్కు తీసుకెళ్లి ఉచితంగా చికిత్స చేస్తామని తెలిపారు, అలాగే







కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు, ఆదివారం ఆసుపత్రికి చేరుకొని ఉచిత క్యాంపును సందర్శించి వారికి అవసరమైన వసతులు ఏర్పాటు చేస్తానని అలాగే డెంటల్ డాక్టర్ కు సంబంధించిన డిజిటల్ ఎక్స్రే మిషన్ కు రూపాయలు 5 లక్షలు, డెంటల్ చేరుకు రూపాయలు 2 లక్షలు కిచెన్ షెడ్ ఆరో ప్లాంట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు, త్వరలో డెంటల్ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు

### నూతన పట్టు వస్త్ర అలంకరణలో పాల్గొని ఆశీర్వదించిన టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ యేకుల రాజారావు



**దేవరకొండ జూన్ 21(మహాప్రభ)**
దేవరకొండ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో ఆదివారం గుండ్లపల్లి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన గోరటి రమణ– శ్రీను దంపతుల కుమార్తె హాసిని మరియు కుమారుడు లక్కీ ల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకకు హాజరై మెమొంటోను అందజేసి చిన్నారులను ఆశీర్వదించిన టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ యేకుల రాజారావు .ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను కలుసుకుని శు భాకాంక్షలు తెలియజేశారు. హాసిని మరియు లక్కీలు ఉన్నత విద్యను అభ్యసించి, సంస్కారంతో , జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, తిమ్మాపురం సర్పంచి స్వాతి ముత్యం, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం నాయకులు గోరటి అంజి, పంబాల పర్వతాలు, మాల మహానాడు సోషల్ మీడియా కోఆర్డినేటర్ చేపూరి మురళి, బయ్య శ్రీను, బయ్య శేఖర్, తిరుపతి, స్థానిక ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు ,


## అబ్లాపూర్ లో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం



**పాపన్నపేట, జూన్21( మహా ప్రభ )**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో గ్రామాల్లో నూతన శోభ సంతరించుకుందని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు పేర్కొన్నారు. ఆదివారం అబ్లాపూర్ గ్రామంలోఎమ్మెల్యే అధికారులతో కలిసి నూతన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి సంధ్య,మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు వెంకటేశం,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్,నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి,శ్రీకాంత్ అప్ప,తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట NH-44 వద్ద ఘోర రోడ్డు ప్రమాదాలు

**- బ్రిడ్జి నిర్మించాలని పద్మా దేవేందర్ రెడ్డి డిమాండ్**





**రామాయంపేట, జూన్ 21, 2026 (మహాప్రభ)**
రామాయంపేట జాతీయ రహదారి–44పై ఊర్లోకి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా జరుగుతున్న ఘోర ప్రమాదాలపై బీఆర్ఎస్ మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి శుక్రవారం రంగంలోకి దిగారు. బ్రిడ్జి కోసం డిమాండ్: NH-44 హైవే రోడ్డు నుంచి రామాయంపేట పట్టణంలోకి వెళ్లే ప్రధాన దారిలో రోడ్డు దాటే క్రమంలో ఇప్పటికే ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు NH-44 పై వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేదా వాహనాల బ్రిడ్జిని నిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం తక్షణమే స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు.
**ధర్నాకు హెచ్చరిక:** "ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలతో కలిసి NH-44 పై పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తాం" అని పద్మా దేవేందర్ రెడ్డి ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు.
**పోలీస్ స్టేషన్ సందర్శన:** అనంతరం ఆమె రామాయంపేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సైతో సమావేశమయ్యారు. NH-44 జంక్షన్ వద్ద జరుగుతున్న ప్రమాదాల వివరాలు, తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ సైతం చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బా దేచంద్రం, సీనియర్ నాయకులు సుప్రభాతం, రాజు యాదవ్, హస్నుద్దీన్, అహ్మద్, బాలు, కృష్ణ గౌడ్, మల్లేశం తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి



**కరీంనగర్, జూన్ 21, 2026 (మహాప్రభ)**
వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాపువాడలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో 12 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, రూ. 37,670 నగదు, 12 మొబైల్ ఫోన్లు, ఒక కారు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన నిందితులను, స్వాధీనం చేసిన వస్తువులను వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. నగరంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# కేంద్రంపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి

**-సీఎం రేవంత్‌కు రఘునందన్ రావు ఘాటు హెచ్చరిక**
**-'ఇటుక విసిరితే రాయి విసిరి జవాబు చెబుతాం"**
**-తూప్రాన్‌లో ఎంపీ సంచలన వ్యాఖ్యలు**



**తూప్రాన్, జూన్ 21(మహాప్రభ)**
తెలంగాణ రైతుల పేరుతో కేంద్ర ప్రభుత్వంపై అనవసర రాజకీయాలు చేయడం మానుకోవాలని, వడ్లు--బియ్యం కొనుగోళ్ల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని మెదక్ పార్లమెంట్ సభ్యుడు ఎం. రఘునందన్ రావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘాటుగా హెచ్చరించారు. ఆదివారం తూప్రాన్ మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ చందా అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 70 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేశామని చెబుతుండగా, వాటి నుంచి ఎంత బియ్యం వస్తుందో కూడా ముఖ్యమంత్రికి తెలియదని ఎద్దేవా చేశారు.
కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలుకు అనుమతి ఇచ్చిందని గుర్తు చేసిన రఘునందన్ రావు, అలాంటి పరిస్థితుల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముందు వడ్లు పోస్తామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం రాజకీయ ప్రగల్భాలేనని విమర్శించారు. 'కిషన్ రెడ్డి ఇంటి ముందు వడ్లు పోస్తే... మేమూ సిద్ధమే" ముఖ్యమంత్రి నివాసం నుంచి కిషన్ రెడ్డి ఇల్లు ఎంత దూరంలో ఉందో, కిషన్ రెడ్డి ఇంటి నుంచి సీఎం నివాసం కూడా అంతే దూరంలో ఉంటుందని పేర్కొంటూ, "మేము తలుచుకుంటే రేవంత్ రెడ్డి ఇంటి ముందు కూడా వడ్లు పోయగలం. మా పది మంది కార్యకర్తలు వెయ్యి మందితో సమానం" అని సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సేవ చేయాల్సిన బదులు దళారి పాత్ర పోషిస్తూ కేంద్రాన్ని ఇబ్బంది పెట్టే రాజకీయ కార్యక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు. రైతుల సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే కేంద్రంతో సమన్వయం చేసుకుని పరిష్కారాలు సాధించాలని సూచించారు. "రైతుల కోసం కేంద్రం ఎప్పుడూ అండగా నిలిచింది" తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం బీజేపీ ఎప్పుడూ ముందుంటుందని రఘునందన్ రావు స్పష్టం చేశారు. సన్‌ఫ్లవర్ పంట కొనుగోలులో సమస్యలు తలెత్తినప్పుడు తాను స్వయంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి ప్రత్యేక ఉత్తర్వులు తెప్పించి కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే టీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలోనూ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ రైతులకు యూరియా సరఫరా చేస్తున్నది కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. "ప్లాన్ లేకుండా కేంద్రంపై విమర్శలు సరికాదు" వ్యవసాయం గురించి పూర్తి అవగాహన లేకుండా కేంద్ర ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. రానున్న వర్షాకాలం, పంటల సాగు, రైతుల అవసరాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు.
"పొద్దున లేచిన దగ్గర నుంచి పత్రికలు, టీవీల్లో కనిపించాలనే ఉద్దేశంతో కేంద్రంపై విమర్శలు చేయడం మానుకోవాలి. తెలంగాణ సాధన కోసం పోరాడిన బీజేపీ కార్యకర్తలు, నాయకులు రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా జరిగే ఏ చర్యనైనా చూస్తూ ఊరుకోరు. ఇటుక విసిరితే రాయి విసిరి జవాబు చెబుతాం" అని తీవ్ర స్థాయిలో స్పందించారు.
"వ్యవసాయం అర్థం కాకపోతే మా ఎమ్మెల్యేలు చెబుతారు" వ్యవసాయ రంగంపై ముఖ్యమంత్రికి పూర్తి అవగాహన లేకపోతే బీజేపీ ఎమ్మెల్యేలు వచ్చి వివరించడానికి సిద్ధంగా ఉన్నారని రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. రైతుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని, కేంద్రంతో ఘర్షణ రాజకీయాలకు తెరదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, కౌన్సిలర్లు చందా అశోక్, సత్యనారాయణ, వర్గంటి రామ్మోహన్ గౌడ్, లయన్ దేవత సాయికిరణ్ గుప్త, బాధే వాసుదేవ్, సంఖ్య యాదగిరి, పట్టణ అధ్యక్షుడు భూమన్నగారి జానకిరామ్ గౌడ్, మండల అధ్యక్షుడు పీట్ల పోచయ్య ముదిరాజ్, రొడ్డ మధుగౌడ్, వేణు, ఆడేపు మధు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ ధాన్యం ప్రతి గింజ కొనాల్సిందే.

**-కేంద్రాన్ని సాకుగా చూపితే వదిలేది లేదు.**
**-అవసరమైతే ప్రభుత్వ మెడలు వంచుతాం.**
**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి.**




**మెదక్ జిల్లా -21జూన్ (మహాప్రభ )**
ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని, కేంద్ర ప్రభుత్వాన్ని సాకుగా చూపి బాధ్యతల నుంచి తప్పించుకోవాలని చూస్తే బీఆర్ఎస్ పార్టీ తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి హెచ్చరించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..గత రెండేళ్లుగా ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి పూర్తిగా చేతులెత్తివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు అన్యాయం జరిగితే ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింపజేసేలా ఆందోళనలు చేపడతామని, ప్రతి గింజ కొనుగోలు అయ్యే వరకు తెలంగాణ రైతాంగానికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే తెలంగాణను స్తంభింపజేసి ప్రభుత్వ మెడలు వంచి ధాన్యం కొనుగోలు చేయించేలా ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఎన్నికల ముందు రైతుబంధు ఎకరాకు రూ.12 వేలుగా పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఆ హామీని అమలు చేయలేదని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేంద్రం కొనకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే ధాన్యం కొనాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ నాయకులు, నేడు కేంద్రాన్ని సాకుగా చూపడం వారి దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు. సన్నధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేశారని విమర్శించారు. రైతులు పండించిన పంటను పూర్తిగా కొనుగోలు చేసే దమ్ము లేకపోయినా, కొన్ని రకాల వరి ధాన్యాలనే పండించాలని సూచించడం రైతులకు నష్టం కలిగించే చర్య అని పేర్కొన్నారు. తక్కువ దిగుబడి వచ్చే రకాల వైపు రైతులను మళ్లించడం ద్వారా కొనుగోలు భారం తగ్గించుకోవాలనే ప్రయత్నం జరుగుతోందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, కాళేశ్వరం వంటి పథకాల ద్వారా వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశామని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమంపై దృష్టి సారించి తన వైఖరిని మార్చుకోవాలని,లేకపోతే రైతుల నుంచి భారీ వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని తిరుపతిరెడ్డి హెచ్చరించారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం.

**మెదక్ జిల్లా 21జూన్ (మహాప్రభ )**
స్వదేశీ జాగరణ మంచ్ మెదక్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మెదక్ పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ జూనియర్ మహిళా కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పతంజలి యోగ శిక్షకురాలు పతంజలి మనోరంజని విద్యార్థులకు యోగ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. అనంతరం సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, వివిధ యోగాసనాలను విద్యార్థులతో చేయించి వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. హార్ట్‌ఫుల్‌నెస్ యోగా శిక్షకురాలు మల్లేశ్వరి మాట్లాడుతూ ధ్యానం (మెడిటేషన్) వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, విద్యార్థుల ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెంపొందించడంలో ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర సంపర్క్ ప్రముఖ్ డాక్టర్ ఎస్. నారాయణ గుప్తా మాట్లాడుతూ, యోగను ప్రపంచానికి భారతదేశమే అందించిందని, దాని విశిష్టతను గుర్తించిన ప్రపంచ దేశాలు నేడు యోగను విస్తృతంగా ఆదరిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటే భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించగలరని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం. కళ్యాణి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ యోగను తమ జీవన విధానంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. స్వదేశీ జాగరణ మంచ్ మెదక్ అధ్యాయ కన్వీనర్ తమ్మిశెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ, పతంజలి మహర్షి అందించిన యోగ, పాణిని రచించిన వ్యాకరణ శాస్త్రం, ఆయుర్వేదం



వంటి భారతీయ జ్ఞాన సంపదల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ సీనియర్ నాయకులు రామకృష్ణ, కృష్ణ ప్రసాద్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గౌరీ, శ్వేత, పతంజలి యోగ సభ్యులు శశిరేఖ, శారద, ప్రమోద, హారికతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.
యోగ ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు.
కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.
యోగాసనాలను విద్యార్థులతో చేయించి వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. హార్ట్‌ఫుల్‌నెస్ యోగా శిక్షకురాలు మల్లేశ్వరి మాట్లాడుతూ ధ్యానం (మెడిటేషన్) వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, విద్యార్థుల ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెంపొందించడంలో ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర సంపర్క్ ప్రముఖ్ డాక్టర్ ఎస్. నారాయణ గుప్తా మాట్లాడుతూ, యోగను ప్రపంచానికి భారతదేశమే అందించిందని, దాని విశిష్టతను గుర్తించిన ప్రపంచ దేశాలు నేడు యోగను విస్తృతంగా ఆదరిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటే భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించగలరని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం. కళ్యాణి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ యోగను తమ జీవన విధానంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. స్వదేశీ జాగరణ మంచ్ మెదక్ కన్వీనర్ తమ్మిశెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ, పతంజలి మహర్షి అందించిన యోగ, పాణిని రచించిన వ్యాకరణ శాస్త్రం, ఆయుర్వేదం వంటి భారతీయ జ్ఞాన సంపదల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ సీనియర్ నాయకులు రామకృష్ణ, కృష్ణ ప్రసాద్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గౌరీ, శ్వేత, పతంజలి యోగ సభ్యులు శశిరేఖ, శారద, ప్రమోద, హారికతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు. యోగ ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# బిజినెస్

## వాహనాలకు ఎల్‌నినో దెబ్బ

**సింగిల్ డిజిట్‌కు పరిమితం కానున్న ద్విచక్ర వాహనాలు: ఇక్రా**

**న్యూఢిల్లీ,**



దేశవ్యాప్తంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితులు అన్ని రంగాలపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రుతుపవనాలు వచ్చినట్టే వచ్చి వెళ్లిపోవడంతో ఇప్పటి వరకు దేశీయంగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురియలేదు. ఈ దెబ్బకు దేశీయ ఆటోమొబైల్ రంగంపై తీవ్రస్థాయిలో ప్రతికూల ప్రభావం చూపే అవకాశాలున్నాయని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనావేస్తున్నది.ప్రధానంగా కార్ల విక్రయాలతోపాటు ద్విచక్ర వాహన అమ్మకాలు సింగిల్ డిజిట్‌కు పరిమితం కానున్నదని వెల్లడించింది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ద్విచక్ర వాహన విక్రయాలు 3 శాతం నుంచి 5 శాతం వరకు మాత్రమే వృద్ధి నమోదుకావచ్చునని అంచనావేస్తున్నది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా చమురు ధరలు భగ్గుమనడం, మరోవైపు వాహన ధరలను ఇబ్బడిముబ్బడిగా పెంచడం కూడా విక్రయాల వేగానికి కళ్లెం వేయనున్నాయని పేర్కొన్నది. మరోవైపు, ఈ ఏడాది కమోడిటీ ఉత్పత్తుల ధరలు భగ్గుమనడం, వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో కొనుగోలుదారులు వేచిచూసే దోరణి అవలభించే అవకాశాలున్నాయని తెలిపింది. ప్రస్తుతం ద్విచక్ర వాహన ఇండస్ట్రీ ఆశాజనక పనితీరు కనబరుస్తున్నప్పటికీ భవిష్యత్తులో డిమాండ్ పడిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని హెచ్చరించింది. ఈ రంగం పలు సవాళ్లను ఎదుర్కొంటున్నదని, వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, సరఫరా వ్యవస్థ కోసం అధికంగా నిధులు వెచ్చించడంతో వాహన తయారీ సంస్థలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నదని పేర్కొన్నది.

**ఈవీలకు పెరుగుతున్న డిమాండ్**

ఇంధన ధరలు భగ్గుమనడంతో విద్యుత్తుతో నడిచే వాహనాలకు ఎనలేని డిమాండ్ నెలకొన్నది. మే నెలలో దేశీయంగా 1,72,148 యూనిట్ల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. కిందటేడాది ఇదే నెలలో అమ్ముడైన దాంతో పోలిస్తే 71.7 శాతం అధికం. ఒకే నెలలో ఇంతటిస్థాయిలో అమ్ముడవడం ఇదే తొలిసారి. మొత్తం వాహన విక్రయాల్లో ఈవీల వాటా 8.9 శాతానికి పెరిగింది.

## హైదరాబాద్, విజయవాడలో తులం బంగారం ఎంతుందంటే..

బులియన్ మార్కెట్‌లో తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు క్రమంగా మళ్లీ పెరుగుతున్నాయి.. వాస్తవానికి అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. ప్రతిరోజు గోల్డ్, సిల్వర్ ధరల్లో హెచ్చుతగ్గులు చోటుచేసుకుంటాయన్న విషయం తెలిసిందే.. అయితే.. ఇరాన్ -- అమెరికా యుద్ధం, అలాగే పలు ప్రాంతాల్లో చోటుచేసుకున్న ఉద్రిక్త పరిస్థితులతో బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. ఈ క్రమంలోనే.. బంగారం, వెండి ధరలు తగ్గుతూ వస్తూ.. శుక్రవారం పది గ్రాములపై రూ.3,600 మేర భారీగా తగ్గాయి.. శనివారం మాత్రం రూ.230 వరకు స్వల్పంగా పెరిగాయి. అయితే.. మళ్లీ యుద్ధం ప్రారంభం కావడం.. పరస్పర దాడులు, హర్మూజ్ జలసంధి మళ్లీ మూసేయడం లాంటి పరిస్థితులో బంగారం ధరలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు నిపుణులు.. ఆదివారం గోల్డ్, సిల్వర్ రేట్లు స్థిరంగా కొనసాగుతున్నాయి. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. ఆదివారం (జూన్ 21, 2026 ఉదయం 6 గంటల వరకు నమోదైన ధరల ప్రకారం..



దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.

వెండి కిలో ధర రూ.2,50,000 లు గా ఉంది.

అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

**ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..**

హైదరాబాద్‌లో గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,46,080, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,33,900 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,55,000 ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,46,080, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,33,900 ఉంది. వెండి కిలో ధర రూ.2,55,000 ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,46,230, 22 క్యారెట్ల ధర రూ.1,34,050 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,50,000 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,46,080, 22 క్యారెట్ల ధర రూ.1,33,900 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,50,000 లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.148,370, 22 క్యారెట్ల ధర రూ.1,36,000 ఉంది. వెండి కిలో ధర రూ.2,55,000 ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,46,080, 22 క్యారెట్ల ధర రూ.1,33,900 ఉంది. వెండి కిలో ధర రూ.2,50,000 లుగా ఉంది.

## వచ్చే వారం బ్యాంకులకు వరుస సెలవులు

వచ్చే వారం తెలుగు రాష్ట్రాల్లో బ్యాంకులకు వరుసగా మూడు రోజుల సెలవులు రానున్నాయి. మొహర్రం సందర్భంగా జూన్ 26న (శుక్రవారం), నాలుగో శనివారం కారణంగా జూన్ 27న, ఆదివారం కావడంతో జూన్ 28న బ్యాంకులు మూతపడనున్నాయి. దీంతో బ్యాంకింగ్‌కు సంబంధించిన ముఖ్యమైన పనులు ఉన్నవారు గురువారంలోపే పూర్తి చేసుకోవడం మంచిది. అయితే బ్యాంకులు మూసివున్నప్పటికీ నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ, ఏటీఎం వంటి డిజిటల్ సేవలు సాధారణంగా అందుబాటులో ఉంటాయి. నిర్వహణ పనుల కారణంగా కొన్ని సేవల్లో స్వల్ప అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉంది.




## వైభవ్ విధ్వంసానికి కుదేలైన శ్రీలంక..

**ముక్కోణపు వన్డే సిరీస్ టీమిండియాదే..!**

ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత ఏ జట్టు జయభేరి మోగించింది. దంబుల్లా వేదికగా జరిగిన ఫైనల్లో శ్రీలంక ఏ జట్టును టీమిండియా చిత్తు చేసింది. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(94) తుఫాన్ ఇన్నింగ్స్‌తో కుదేలైన లంక.. గట్టిగానే పోరాడింది. వనుజ సహన్(62), సమరవిక్రమ(52)లు అర్ధ శతకాలతో రాణించినా సరిపోలేదు. యశ్ ఠాకూర్(3-45), అనుకుల్ రాయ్(39, 2-42) ఆల్‌రౌండ్ షో తోడవ్వగా 66 పరుగుల తేడాతో టీమిండియా విజేతగా నిలిచింది.మూడు దేశాల వన్డే సిరీస్ ఫైనల్లో టీమిండియా ఏ ధాటికి శ్రీలంక ఏ జట్టు చేతులెత్తేసింది. 378 పరుగుల ఛేదనను ధాటిగా ఆరంభించాలనుకున్న లంకను యశ్ ఠాకూర్(3-45)



ఆదిలోనే దెబ్బకొట్టాడు. ఠాకూర్ విజృంభ ణతో 75కే మూడు వికెట్లు కోల్పోయిన లంకను సమరవిక్రమ(52), రవిందు ఫెర్నాండో(19) అదుకున్నారు.

ఈ జోడీని తిలక్ వర్మ విడదీయగా.. సహన్ అరాచ్చిగే(38), వనుజ సహన్(62)లు కాసేపు ప్రతిఘటించారు. అయితే.. విప్రజ్ నిగమ్(), అనుకుల్ రాయ్(39, 2-42) ఆల్‌రౌండ్ షో తోడవ్వగా 66 పరుగుల తేడాతో టీమిండియా విజేతగా నిలిచింది

**వైభవ్ ఊచకోత**

ఫైనల్లో భారత ఏ జట్టు మొదట కొండంత స్కోర్ కొట్టింది. శ్రీలంక బౌలర్లను భయపెడుతూ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(94) కేవలం 11 బంతుల్లోనే అర్ధ శతకంతో చెలరేగాడు. పవర్ ప్లేలోనే వైభవ్ ఊచకోతతో అలవోకగా టీమిండియా నాలుగొందలు కొడుతుందనిపించింది.


కానీ, కెప్టెన్ తిలక్ వర్మ(67) మినహా ఎవరూ రాణించలేదు. .మిడిలార్డర్ వైఫల్యం, డెత్ ఓవర్లలో భారత ఆటగాళ్లను లంక పేసర్లు గొప్పగా కట్టడి చేశారు. కుమార్ కుషగ్ర(39), ఆఖర్లో అనుకుల్ రాయ్(39) మెరుపులతో భారత ఏ జట్టు 9 వికెట్ల నష్టానికి 377 పరుగులతో లంకకు సవాల్ విసిరింది.

## న్యూజిలాండ్‌కు షాక్.. ఎఫ్ఐహెచ్ నేషన్స్ కప్ విజేతగా టీమిండియా..!



ఆసియా క్రీడలకు ముందే భారత మహిళల హాకీ జట్టు అదరగొట్టింది. ప్రతిష్టాత్మక ఎఫ్ఐహెచ్ నేషన్స్ కప్‌లో తమకు తిరుగులేదని చాటుతూ ట్రోఫీని కొల్లగొట్టింది. ఆదివారం జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన భారత్ రెండోసారి కప్‌ను ఒడిసిపట్టింది. టైటిల్ పోరులో నవ్‌నీత్ కౌర్, సునేలిటా టొప్పొలు చెరొక గోల్ కొట్టగా.. 2-0తో కివీస్ మట్టికరిచింది.ఆక్లాండ్ వేదికగా జరిగిన ఎఫ్ఐహెచ్ నేషన్స్ కప్‌లో భారత జట్టు టైటిల్ పట్టేసింది. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో న్యూజిలాండ్‌ను టీమిండియా 2-0తో ఓడించింది. ఆదివారం జరిగిన ఫైనల్లో నవనీత్ కౌర్ 4వ నిమిషంలోనే తొలి గోల్ కొట్టగా భారత్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఖాతా తెరిచేందుకు కివీస్ జట్టు ఎంతగానో ప్రయత్నించినా భారత డిఫెండర్లు ఏమాత్రం అవకాశమివ్వలేదు.ప్రత్యర్థికి షాకిస్తూ సునేలిటా టొప్పో 15వ నిమిషంలో గోల్‌తో టీమిండియా స్పష్టమైన ఆధిపత్యం చెలాయించింది. ఫైనల్లో అద్భుతంగా రాణించిన ఫార్వర్డ్ లల్రేమ్సియామి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు ఎంపికైంది. టోర్నీ ఆసాంతం గొప్పగా ఆడిన దీపిక ఆరు గోల్స్‌తో అమెరికా ప్లేయర్ అష్లే సెస్సాతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును పంచుకుంది.

## 33 మ్యాచుల్లోనే వంద గోల్స్.. 68 ఏళ్ల రికార్డు బద్ధలైందిగా..!




ఫుట్‌బాల్ అభిమానులను అలరిస్తున్న ఫిఫా వరల్డ్‌కప్ 2026లో రికార్డులు బద్ధలవుతున్నాయి. కెనడా, అమెరికా, మెక్సికో దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీలో గోల్స్ వర్షం కురుస్తోంది. లీగ్ దశలోనే చూస్తుండగానే 100 గోల్స్ నమోదయ్యాయి. సాకర్ పండుగ చరిత్రలో 68 ఏళ్ల రికార్డును తడిపేస్తూ... కేవలం 33 మ్యాచుల్లోనే వంద రికార్డులు కొట్టేశారు ఆటగాళ్లు.ఫిఫా వరల్డ్‌కప్ 2026లో ఆటగాళ్లు పోటాపోటీగా గోల్స్ కొడుతున్నారు. మునుపెన్నడూ లేనివిధంగా అత్యంత వేగంగా 33 మ్యాచుల్లోనే వంద సార్లు బంతి గోల్ పోస్ట్‌లోకి దూసుకెళ్లింది. మెక్సికో ఆటగాడు జులియన్ క్వినోన్స్ జూన్ 12న దక్షిణాఫ్రికాపై ఈ సీజన్‌లో మొదటి గోల్ సాధించాడు. ఆపై అర్జెంటీనా స్టార్ లియోనల్ మెస్సీ అల్జీరియాపై హ్యాట్రిక్ గోల్స్‌తో అదరహో అనిపించాడు. నెదర్లాండ్స్ స్టార్ కాడీ గక్పో స్వీడన్‌పై చేసిన మూడో గోల్ ఈ ఎడిషన్‌లో వందో గోల్. 1982లో 20214లోనూ 36 మ్యాచుల్లో వంద గోల్స్ సాధ్యమయ్యాయి. ఇక 1978, 1994లో సెంచరీ గోల్‌కు 38 మ్యాచ్‌లు పట్టింది. ఫిఫా వరల్డ్‌కప్‌లో ఆల్‌టైమ్ రికార్డు 1954 ఎడిషన్‌కు చెందుతుంది. స్విట్జర్‌లాండ్ ఆతిథ్యమిచ్చిన ఆ టోర్నీలో జర్మనీ విజేతగా నిలవగా.. 20 మ్యాచుల్లోనే వంద గోల్స్ నమోదయ్యాయి.

# స్పోర్ట్స్

## మళ్లీ స్టోక్స్‌కు కెప్టెన్సీ..

**మూడో టెస్టు స్క్వాడ్‌లో కీలక మార్పులు..!**



కెన్నింగ్‌టన్ ఓవల్ టెస్టుకు దూరమైన బెన్ స్టోక్స్ మళ్లీ ఇంగ్లండ్ కెప్టెన్‌గా వచ్చేశాడు. కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఆడేందుకు సిద్ధమైన అతడిని ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు మూడో టెస్టుకు సారథిగా నియమించింది. రెండో టెస్టులో 253 పరుగుల ఓటమి అనంతరం కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్ హింట్ ఇవ్వడమే ఆలస్యం స్క్వాడ్ ప్రకటించింది ఈసీబీ. లండన్ నైట్‌క్లబ్ వివాదానికి స్టోక్స్‌ను బాధ్యుడిని చేయడం ఇష్టంలేక.. ఈ నిర్ణయం తీసుకుంది.లార్డ్స్ టెస్టు అనంతరం.. నైట్ క్లబ్ వివాదంలో ఇరుక్కున్న బెన్ స్టోక్స్‌కు ఊరట లభించింది. క్రమశిక్షణ చర్యల కారణంగా రెండో మ్యాచ్‌కు దూరమైన అతడు తిరిగి కెప్టెన్సీ చేపట్టాడు. దుర్హం జట్టు తరఫున కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఆడేందుకు సిద్ధమైన స్టోక్స్‌ను ఇంగ్లండ్ బోర్డు వెనక్కి పిలిచి మరీ పగ్గాలు అప్పగించింది. అలానే.. పేసర్ గస్ అట్కిన్సన్‌కు కూడా స్క్వాడ్‌లో చోటు దక్కింది. న్యూజిలాండ్, ఇంగ్లండ్ చెరొక మ్యాచ్ గెలిచినందున.. సిరీస్ విజేతను నాటింగ్‌హమ్ టెస్టు నిర్ణయించనుంది

**ఇంగ్లండ్ స్క్వాడ్ :** బెన్ డకెట్, ఎమిలియో గే, బెన్ స్టోక్స్(కెప్టెన్), జాకబ్ బెథెల్, జో రూట్, హ్యారీబ్రూక్, జేమీ స్మిత్, ఓలీ రాబిన్సన్, రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, అట్కిన్సన్, జోర్డాన్ కాక్స్, షోయబ్ బషీర్, మాథ్యూ ఫిషర్, జోష్ టంగ్.

# చంచల్‌గూడ జైలుకు ప్రభాస్..
# ‘స్పిరిట్’ కీలక షెడ్యూల్ షురూ!




రెబల్ స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ ‘స్పిరిట్’ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ సినిమాకు సంబంధించిన కీలకమైన షెడ్యూల్ ఆదివారం నుంచి హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలులో మొదలుకానుంది. ఈ షెడ్యూల్‌లో హీరో ప్రభాస్ స్వయంగా పాల్గొనబోతున్నట్లు సమాచారం. కథలో ఎంతో కీలకమైన సన్నివేశాలను ఈ జైలు లొకేషన్‌లో చిత్రీకరించేందుకు చిత్ర యూనిట్ ప్లాన్ చేసింది. హై వోల్టేజ్ డ్రామా, యాక్షన్ సీక్వెన్స్‌లుగా సాగే ఈ సీన్స్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని ఇండస్ట్రీ టాక్.సందీప్ రెడ్డి వంగా మార్క్ మేకింగ్ స్టైల్‌కు తగ్గట్టుగా ఈ షెడ్యూల్‌ను ప్లాన్ చేశారు. ఈ షెడ్యూల్ పూర్తవగానే ప్రస్తుత షూటింగ్ ఫేజ్ ముగుస్తుంది. వెంటనే ఎలాంటి బ్రేక్ లేకుండా తర్వాతి షెడ్యూల్‌ను మొదలుపెట్టేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ‘స్పిరిట్’పై ప్రభాస్ ఫ్యాన్స్‌లో ఇప్పటికే భారీ హైప్ నెలకొంది.




# ‘టాక్సిక్’కు మోక్షం..
# ఎట్టకేలకు విడుదల తేదీ ప్రకటన!




రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న పాన్ వరల్డ్ చిత్రం ‘టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్’ విడుదల తేదీ ఎట్టకేలకు ఖరారైంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడుతూ అభిమానుల్లో ఉత్కంఠ రేపిన ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ 2026 ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ విషయాన్ని హీరో యష్ స్వయంగా తన సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఒరిజినల్‌గా రూపొందుతోంది. యష్‌తో పాటు లేడీ సూపర్‌స్టార్ నయనతార, బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ, హ్యూమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి విశాల్ మిశ్రా సంగీతం అందిస్తున్నారు.అంతర్జాతీయ సంక్షోభం కారణాల వల్ల గతంలో ‘టాక్సిక్’ విడుదల వాయిదా పడుతూ వచ్చింది. అయితే అన్ని అడ్డంకులు తొలగిపోవడంతో మేకర్స్ ఫైనల్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో Honour Thy Father అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్ ఉండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ ట్యాగ్‌లైన్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది. ఇక ‘కేజీఎఫ్’ సిరీస్ తర్వాత యష్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ‘టాక్సిక్’పై భారీ బజ్ నెలకొంది. గోటాబయ రాజపక్సే కాలంలో శ్రీలంకలో జరిగిన డ్రగ్ మాఫియా నేపథ్యంలో ఈ కథ సాగుతుందని టాక్. హాలీవుడ్ స్థాయి యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామాతో పాన్ వరల్డ్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఆగస్టు 26, 2026న ఈ చిత్రం థియేటర్లలో ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.



# ‘సింగ్ గీతం’కు ఫ్యామిలీ ఆఫర్..
# తెలంగాణ మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ ధర తగ్గింపు!



లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు 61వ చిత్రంగా తెరకెక్కిన ‘సింగ్ గీతం’ సినిమా విమర్శకులు, ప్రేక్షకుల నుంచి మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకున్న సంగతి తెలిసిందే. నాగ్ అశ్విన్ నిర్మించిన ఈ చిత్రంలో అయాన్, అహల్య ప్రధాన పాత్రల్లో నటించారు.అయితే సినిమాకు వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ నేపథ్యంలో మేకర్స్ తెలంగాణలోని మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు రూ.200గా ఉన్న టికెట్ ధరను రూ.175కు తగ్గించారు. ఫ్యామిలీ ఆడియన్స్‌కు సినిమా మరింత అందుబాటులో ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాకు పలువురు సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించగా, తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ కూడా సపోర్ట్ చేస్తూ ప్రమోట్ చేశారు. ఈ పాజిటివ్ ఎండార్స్‌మెంట్స్, టికెట్ ధర తగ్గింపు వీక్ డేస్‌లో సినిమా వసూళ్లపై ఎలాంటి ప్రభావం చూపుతాయో చూడాలి. ఈ చిత్రంలో శాలిని కొండెపూడి, నివేదా పేతురాజ్, శివన్నారాయణ, బెనర్జీ, తులసి శివమణి, అగు స్టాన్లీ చియెడోజీ కీలక పాత్రల్లో కనిపించారు. విజయ్ దేవరకొండ స్పెషల్ క్యామియోలో మెరిశారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు.

# భారీగా పెరిగిన విష్ణుప్రియ ఇన్‌స్టాగ్రామ్ సబ్ స్క్రైబర్స్..

### -ఇప్పుడు నెల ఆదాయం ఎంతో తెలిస్తే షాక్ అవుతారు

ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఇన్‌స్టాగ్రామ్ తన యూజర్ల కోసం తీసుకొచ్చిన సబ్ స్క్రిప్షన్ ప్లాన్ సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు వరంగా మారింది. ముఖ్యంగా సెలబ్రిటీలు ఎక్స్‌క్లూజివ్ కంటెంట్ అంటూ రోజు రోజుకు తమ సబ్ స్క్రైబర్లను పెంచుకుంటున్నారు. గ్లామరస్ ఫొటోలు, వీడియోలను షేర్ చేస్తూ భారీగానే ఆదాయం సమకూర్చుకుంటున్నారు. టాలీవుడ్ కు ఈ ఇన్‌స్టాగ్రామ్ పెయిడ్ సబ్ స్క్రిప్షన్ ను పరిచయం చేసింది యాంకర్ విష్ణు ప్రియనే అని చెప్పవచ్చు. ఆమె తర్వాత అనన్య నాగళ్ల, అషు రెడ్డి, బిగ్ బాస్ సిరి.. ఇలా చాలా మంది ఇన్ స్టా గ్రామ్ పెయిడ్ సబ్ స్క్రిప్షన్ స్టార్ట్ చేశారు. అయితే వీరందరిలో ఇప్పుడు విష్ణు ప్రియనే హాట్ టాపిక్ అవుతోంది. ఇటీవల కాలంలో తన కామెంట్స్, సోషల్ మీడియా పోస్టులతో తరచూ వివాదాల్లో చిక్కుకుంటోందీ యాంకరమ్మ. అయితే ఈ కాంట్రవర్సీలే ఆమెకు కాసుల వర్షాన్ని కురిపిస్తున్నాయని తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా విష్ణు ప్రియ ఇన్ స్టాగ్రామ్ సబ్ స్క్రైబర్ల అనూహ్యంగా పెరిగిపోయింది. ప్రస్తుతం ఈ ఫీచర్ ద్వారా విష్ణుప్రియను ఫాలో అవుతున్న వారి సంఖ్య 7,414కి చేరింది.విష్ణ ప్రియ తన ఇన్ స్టా గ్రామ్ సబ్ స్క్రిప్షన్ కోసం నెలకు రూ.390 ఫిక్స్ చేసింది. ఈ లెక్కన 7,414 సబ్ స్క్రైబర్ల ద్వారా ఆమెకు నెలకు ఏకంగా సుమారు రూ.28 లక్షల 91 వేల నెలవారీ ఆదాయం వస్తున్నట్లు సమాచారం. ఒక సాధారణ యాంకర్ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ద్వారా ఈ రేంజ్ లో ఆదాయం ఆర్జించడం నిజంగా ఆశ్చర్యమే. అయితే తన సబ్ స్క్రైబర్ల కోసం ఎక్స్ క్లూజివ్ కంటెంట్ అందించడంపై నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ కారణంగా సోషల్ మీడియాలో విష్ణు ప్రియను భారీగా ట్రోల్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే రీసెంట్ గా మరోసారి పోలీసులను ఆశ్రయించిందీ యాంకరమ్మ. తనపై సోషల్ మీడియాలో జరుగుతోన్న నెగెటివ్ ప్రచారానికి అడ్డు కట్ట వేయాలని పోలీసులను కోరింది. తన పరువు, ప్రతిష్టకు భంగం కలిగించేలా, వ్యక్తిత్వాన్ని హననం చేసేలా కంటెంట్‌ను వైరల్ చేస్తున్న కొన్ని సోషల్ మీడియా అకౌంట్లు, యూట్యూబ్ ఛానళ్లపై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com